The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

# గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

| | | |
|---|---|---|
| సం॥చందా రూ ౬-౦-౦<br>అర్థ ,, ,, ౩-౦-౦<br>విడి ప్రతిక ౦-౧-౦ | **GOLKONDA PATRIKA**<br>HYDERABAD, Dn. MONDAY 15-10-1934 | ప్రాతపత్రికకు<br>వెల ప్రత్యేకము |

107482

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ ఆశ్వయుజ శు॥ ౮ సోమవారము ౧౦ ౧-౧౩౪౪ఫ. { సంచిక ౪౪

# గర్వభంగము

[౧౪-౧౩-౧౯౨౩ వ. పంచికల రువాం]

## రాజ, కృష్ణులు రేమిడిచర్ల

తే. గీ. పరమపావనంబయి ధర తరలుచుండు
పాతకఘాప్యతముల్ జనులందరకును
ధారపోయగ మాలకొడుకునా? మదకు
గాక, యన్యవంశీయులకా? పదంతి.

క. కనుగొనిరొ యెద నత దెవదో
కనుగొనిరొ యెద నానిపసుకు; కనికర మొప్పఁగ్
వినిపించి మంచిమాటలు
వినికున్న చో, నాని నేను విడుపక నేడే

చ. పముగురలోన గూసెని యు
భాసనిపించెద, నాని సర్వసం
పదలును, విద్యలుఁ, ఘనత
మాన్యతవచ్చిన దారిబట్టి పో
మదమునేగించెదఁ; —ఇటుల
మాలకు వేదములం బఠింప, వి
ద్యదగునె! నోరుమూసికొని
బ్రాహ్మణవంశజులైనవారలుఁ.

వ. అని తన నిజపతీమణికిం దెలియంజెప్పి యుద్ధివసం బునకే సంజయపుర పంచముభక్త వర్యుని రావింపంజేసి

తే. గీ. పంచముడవయ్యు వేదముల్ పఠనజేసి
పౌరులను మోసమునడించి వర్ణభేద
ములను వెగడార్చి సంజయ పురమునందు
జెప్పెదవె పురాణములను? చెప్పెదవిక

తే. గీ. నేటితో నీ పురాణముల్ నిలుపుటొకటి
జాతిభేదంబులఁ నిల్పజాలు టొకటి
వీని రెంటిని నీ దృష్టివిధించి
సంచరింపుము కాదేని పంచముండ

వ. భవదీయ భవిష్యత్కాలమును గుఱించి చెప్పుచుందును.

చ. అనుటయు శాతడిట్టులనె
నాది కులోత్తమ శంకరంబు నా
మనవిని నొక్కమాట విని
మత్కృతదోషముల వ్యచించివఁ
అవువుగ దిద్దుకొందు పరి
హాసము కాదిది పంచముండనం
చును గడు హేయభావమున
జూడపడెందు వచించె నిట్టులఁ

క. ఉకవరుని గోపిక హ్బా
లాక నయని నోయ పరు లోలుపుత అరయఁ
పకలేశ్వరాకు నందఱు
శోకలేగద శుభభావ ముక్తింగలదే.

మ. ధన ధాన్యంబులు నాలు బిడ్డలును వి
ద్యా క్షేత్రముల్ గోవులుం
ఘన కీర్తుల్ గృహ సంసంతతులు నిం
కన్ అన్య సౌఖ్యప్రదం
బున కాధారము లైన మార్గములు దా
బూర్వోద్భవంబులగు శే
సిన సత్కర్మఫలంబులై వమునకున్
సిద్ధించు బృధ్వీస్థలిన్.

తే. గీ. భవముచేత ధరను బ్రాహ్మణుండిపుడివ్వు
సుకృతఫలమున తిరుగ సుగుణమైను
గుణముచేత గలుగు కులములు కులములు
గుణములేక గలుగు కులములెట్లు.

తే. గీ. పాతకభాగ్యతముస్ గ్రోల నకసరమున
దగు శుచిత్వముతో నుండెదగును గాని
వర్ణభేదంబులను పెంచ సాధియగునె?
వర్ణభేదంబున నెవడు బాగుపడును?

క. తప్పులు చేసి రొయిలంగను
తిప్పులు బెట్టినను సెలుఁగ ద్విజులను సెపు డీ
తిప్పడు పాతో గతివత
జెప్పంగా దేవుడైన ఛీ! యని నగడే?

వ. అనుటయు నా రంగశాస్త్రి క్రోధోద్దీపితమానసుండయి కన్నుగుడ్డులనుఱుముచు భీకరారావంబున.

క. తులువా! ఏవిపుడాడిన
పలుకులు విప్పంపదగునె బ్రాహ్మణులకు? లో
పలి యదము నేత గాకను
పలుకంగా నేరరెవరు? పంచముకుంచా.

ఆ. వె. విప్రపులమటన్న వేసను లేసంచ
జేయ నెంచినావె ఛీ! అధముడ
ఎల్ల మాయలొమ్మ ఏమానో నిగతి
పాపభీతిలేక వదరనేల,

వ. అని పంచమభక్తవరుని నేకవిధంబుల దూలనాడిన

తే. గీ. భూసురుని వాక్కులన్ విని పొగులులేని
మానసాయుతుడై చనె మాలడపుడు
రంగశాస్త్రియు గలుషత రంగములను
ఏకులొందుచు జేరగ నింటికతని.

వ. సతీమణియు నాహారపదార్థంబులనెల్ల బక్కోలిఁవ రించి భోజనమునకు లెమ్మన, నతిస్నానంబుగ నాతడుస్నాన. సంధ్యాదులముగియించి, విశ్రమించు పీటపయిని కూర్చొని, కబళంబొండునోట బెట్టుకొనిన.

తే. గీ. అన్నమున విపమునుబోసి నట్టులయ్యె;
పలుపుమైముండ్లు పఱచిన భాతియయ్యె;
అరగింప, పగిండె, న య్యవనిసుమన;
కొత్తశుద్ధియు, సౌఖ్యంబు నణగియుంట!

వ. అందుకతన, నాశదాదివసంబున నాహారమును ముట్టకగడపి, మూర్ఛభగ వాడుండె పరాద్ధిని గుంకినవవ వరసరక్త్యంబుల దీర్చుకొనిన యొబ్బెట్టోకయనించి సుషుప్తి గావించుకొని బ్రఘువయామంబున నవిష్టత్రవుండొండు మునుపలి యాకృతిందాల్చి స్వప్నమునరంగ శాస్త్రి యొట్టయెదట నిలుంబడి,

క. వనుగొల్వజాతిభేదం
బను మాటయెలేను; హృదయ మాల్యతి లేకుం
డినజాలు; నటుల నెవ్వడు
నను గొల్చునో, వాడె ప్రియుఁడు నాకు సతంబుఁ.

క. నాదగుభక్తుని నిమని
గాదలచియు దూలనాడ గలుగుటనివి
మేదిని ద్విజభక్తుడవై
పోవుదు; తుదినంక మునకు పోకుత్త తులువా

వ. అని మునుపలి భూసురుండామటయునిని, రంగశాస్త్రి కంపిత మనస్కుడై మహాత్మా! పంచిమభక్తుని మాహాత్మ్యమెఱుంగని వాడనగుట నట్లొనర్చితిగాన నన్ను మన్నించి, రక్షింపుమని వేడ నప్పేరుడు, పంచమభక్తుని కరుణవడసి పాపవిముక్తుడవుగమ్మని యంతర్ధానంబు సెందినంత. —రంగశాస్త్రిక శనినా''దంబువినిన' వారిణంబుపగిది జయ్యన మేల్కాంచిచూడ వత్తావుర నెవ్వరును గానుపింప మిథ్యారాజ్యలాభము జేరి.

(సశేషము)

---

# శ్రీబాలబ్రహ్మేశ్వర స్తుతి

[గొట్టిముక్కల నీలకంఠ చంద్రమౌళీశ్వరులు.]

శ్రీకల్యాణగుణ ప్రదీపకసునా సింధూ మహాభ్రాజమా
లోకాగాధ్య మునెంద్రచిత్తమున నాలోకైక సంరక్షణా
నికోసుణ్యము జూపి బ్రోవముదిలో నిత్యంబు సేవింతువా
గీకారంబావరింపుమిా శశిక భక్తుల్ బాల బ్రహ్మేశ్వరా.

మదినెంతేనియు నిమ్మబత్తి కమున మా ర్మాగు సేవింప స
మ్మదమున్ డంగ జేయుచుండినిక నాపుణ్యాబగణ్యంబకా
శద యుష్మాపిననంత భాగ్యమది చౌర్భాగుండనౌనాకిలఁ
పాదలస్సేయవదేము కాపరుశంభూ బాల బ్రహ్మేశ్వరా.

జగముల్ సేయనదెట్టి కాళముగ నెవ్వండైనదోసిని మా
నిగమ ప్రోపకపీవపీవడొటులో నిర్మాణము న్నాళముఁ
సుఖముందుఃఖము బొందజేయుచు నిరోసమాత్రంబుదఁ ప్రాయింబగునో నేరతరంబు గాంచుము నిసేవ్యా బాల బ్రహ్మేశ్వరా.

అదిత్యుండును చంద్రతారకలు నీ యాకారమై యుండినఁ
భేదత్వంబును పొందియుండిరటులే దేవ్వరు గాంభివిఁ
ప్రాదుర్భవమునొందునట్టి ప్రజలో వర్తింతు భేదంబులఁ,
నాదింపఁ బహు నూత్న వేషముల దేవా బాల బ్రహ్మేశ్వరా.

కుడువంగూటికిగఁ బట్టనును నాకుంజాపకేయుగదు ఓ
న్నదు గంజాలమలేమిసేకమును దన్నఁ జెప్పవాఞ్ఛితునే
నడువంజాలిన మార్గమందు జడము న్నాకిమ్మ సంతోషినై
గడుపఁ జాలుదు జీవనంబును శుభాంగా బాల బ్రహ్మేశ్వరా.

ఏతత్త్వంబును కేవిధానమున నిస్నేమంచు సేవించినఁ
యాతత్త్వంబది పల్పబొరనగటా నన్నట్లు పేక్షించివఁ
యేతన్మాత్రుడ నేమిసేయుగల సర్వేశాలలాటాంకితం
బాతీసుండెనికేమి జేయుదు మహాభాగ్యా బాల బ్రహ్మేశ్వరా.

సరివారందరు గెలిసేయు స్వజనుల్ చాకారింపుమండుట
తెరవాకై తలవంపుగ న్గనిలువఁ దిక్కుదిలేకుండె ని
తరలోకాంబుధి గుర్రింగిసుకృపగవఁ చాలింగకేక్షతి ని
సరి నాకేగతిజూపుమా భగవంతా బాల బ్రహ్మేశ్వరా.

చేయంజాలిన కార్యవర్గములు నాచేనయ్యు కోకున్న య
ప్లేయాకారము, వాల్చియుండెనిక సుళేమైనగానిమ్మనే
దాయాకారము నావహించిధరణిం దారిద్రభూతింబునఁ
శ్రీయంకేమిట బొందనీయదమో తండ్రీ బాలబ్రహ్మేశ్వరా.

పరుషంబుల్ బగనెన్ని బల్కునను దుర్వ్యాపీసుడై యుండినఁ
శరణంబొందిన నంతగాతుపట విజ్ఞానైకపారీణునా
సరణింవాదను తప్పులన్నియు దయాసంభావనీయుండవై
కరుణాదీక్షణముంచువాపయ శుభాంగా బాలబ్రహ్మేశ్వరా.

భువనంసారసబోధ మన్నతను నాజ్ఞానంబుపోనాడియా
జననంబొందినదాదిగా నిహాభుల స్వామండనైయుండి నిం
కను దూజింపను పుణ్యమార్గపరణిఁ గామాదిలోలుండనై
నను నేరీతిని గావజాలెదు వదాన్యా బాలబ్రహ్మేశ్వరా.

ధనదారాదుల నాకు శాశ్వతమని తర్కింప నీవైభవా
బనయంబుంద్రుకొకో విలాసమునకై యాకారమైయున్నయా
ధనదారాసులనమ్మి సంసరణసంద్రంబీదితిందాకనే
వనమూని నెటు గావజాలెదు వదాన్యా బాలబ్రహ్మేశ్వరా.

జననంబొందినదాది సుష్ఠమము నాచారంబుగాజేని స
జ్జనసాంగత్యమకింతజేసి తెలియఁ సర్వంబునేగాంతు నం
చనిగర్వంబున మూఢుడైనను నిచాచారు నేరీతి నీ
వను మోహించికృపన్ దలంచెదు వదాన్యా బాలబ్రహ్మేశ్వరా.

పరులన్ యాచన సేయనేల దినముఁ పాద్రింపగా నేల ద
బ్బర లెన్నేని యు నాడలేలనుచుఁ భ్రాంతివిఁ తల్పవా
దరలేకాసునకైన గారుగవ యవ్యాయంబుతా వారికా
దసుమైనఁ ధరణిం లభించదు మహాత్మా బాలబ్రహ్మేశ్వరా.

శిఖకఁ కట్టకగొంప్లనీక కడురక్తిఁ వి భ్రమఁ గూర్చినం
మనుజాళీ సౌఖ్యము దాన బొందగలరే మాన్యత్వముల్ గల్గునే
చనా నొప్పఁ నిమిషంబునిల్వక సుపుష్పరాత్రిమఁ జేరి వె
చ్చినతేనెల్ తమిదీరతేంట్లుదను వా శ్రీబాలబ్రహ్మేశ్వరా,

కులముంగోత్రము శీలముంగలిగి దాకూడంగరానట్టి చె
య్యులుచేజేసి దలంచిదేయుచిల నుద్యోగించిఁ వానిఁ
ఫలమాపైపరలోకమందనవను సంప్రాప్తంబుగాకుండునే
కలుషత్వంబుజయంబుగాందుమొ శుభాంగా బాల బ్రహ్మేశ్వరా.

ధనముఁ ధాన్యము పుత్రపౌత్రులును సద్ధర్మంబులెన్నేనియుఁ
మనకేగాదని నానిమానికగు, సంబంధంబులందందు నె
మ్మనమందుఁ దలపెట్టిపూర్వులిల సన్మానంబులఁ పొంది ము
న్ననము ర్యాదలకన్నెగాంచిరి వదాన్యా బాల బ్రహ్మేశ్వరా.

భవసంపర్కమునందు కష్టసుఖముల్ ప్రాప్తంబులైనట్లుగా
నవమానంబని మానమింతకని ధ్యాసంబెందులేకుండ సం
భవనస్తుత్యకరంబులఁ గలిగి దుర్భావంబులఁ పోకకా
లబధింపాత్రయుటపూర్వతత్త్వము కృపాలా బాల బ్రహ్మేశ్వరా,

ప్రాయంబింతకు తగ్గుమండెను సురల్ హాల్మాలికంచెందనా
వ్యాయామంబు క్రమంబుగానుడిగె దుర్వ్యామోహముల్ తీరు జాయాపుత్ర విలాససంపదలు యాకశ్వర్యంబుగాదోచె సు
శ్రేయతకేమిటలేను నీవగతి తండ్రీ బాల బ్రహ్మేశ్వరా.

కలకాలంబును దీర కార్యముల వక్రంబైన చేష్టలఁ
ఫలమంతేనియుగల్గనున్న జలముఁ పాటించి సాగించితిఁ
కలుపుల్ వానికి గాక నన్నలగినఁ నాబుద్ధి కింపయ్యె ని
శ్చలతత్వంబది నీకొక్కని పరేశా బాల బ్రహ్మేశ్వరా.

కమనీయంబని కొంతవంతమని సౌఖ్యంబంచు సంసారబం
ధనముఁ మున్ను చరించితివిధము సాధ్యంబింకగాదయ్యె లో
ధము లేజేసిన నాటి కార్యములు, సద్భావంబునఁ చేసి దు
స్ప్రమమొందుఁ మదితోచ నీవగతి శ్రీబాల బ్రహ్మేశ్వరా.

దినముల్ రాత్రులు పక్షమాసములు నాదిక్ మార్గముల్ దాటిన
ట్లనె సంవత్సరకాలముల్ గడిచె నాలత్యంబుని పైనికిం
కను రాకుండుట జూచి భావిఫలముల్ కష్టంబుగా నోమనం
చనిన వేడెదనన్ను గావుము దిగా వ్యాబాల బ్రహ్మేశ్వరా,

మనమందొక్కటి మాటలందొకటె సంబంధంబులందారముఁ
మనసఁ జేసెడివారభావముల పేఁజ మాని సతత్వముఁ
తవరంబించి బహుత్వసంపదలు నిత్యంబెప్పుడు గావంచుసు
జ్జన సాంగత్యము నొందజేతువు పరేశా బాల బ్రహ్మేశ్వరా.

---

## గ్రంథ విమర్శనము

### రాణా ప్రతాపసింహ చరిత్ర

కవి. కావ్యకళానిధి కవిసింహ అవధానపంచానన డి. రాజశేఖర శతావధానిగారు వెల ౧-౮-౦. దొరకుస్థలము. వి. ఆర్. సుబ్రహ్మణ్యయర్ బి ఏ. ఎల్. టి. హెడ్మాస్టర్ మునిసిపల్ హైస్కూలు ప్రొద్దుటూరు కడపజిల్లా (బ్రిటిషు) పుటలు. ౪౭౫. డెమ్మీ క్రౌన్. గ్లేజుకాగితము రాణాప్రతాపుని ప్రతిరచిత్రము కవిగారిపటము ఇందుకలవు సుమారు ౪౦౦౦ పద్యములు, అంతయునిర్వచనమే'

మహాకావ్యము నకు వొక గొప్ప పురాణము జూడగల్గితిమి, ఈపురాణము నిజమైన ఇతిహాసికము ఈ గ్రంథము భారతభాగవతాదుల [త్రిపిలా] పంక్తులదననెల్లును. ఇక ముందు పల్లెపట్టెలయందును భారతిభాగవతములవలె దీనినిగూడ పౌరాణికులు జనులకుచెప్పి వినిపింతురుగాక. తిక్కన పోతనల నామము లెంతకాలము అంధ్రులందు స్మృతిపథమందుండునో యంతకాలము మనకవిశేఖరుని నామమును స్మరింపబడుచుండుగాక. ఈగ్రంథము భారతము నకుంగూడ దీపిపోలినదై యున్నది అధునికులలో నింతకన్న పెద్దగ్రంథములు (పురాణములు) వ్రాసినవారు లేకపోలేదు కానివానికన్న నీగ్రంథమే ప్రాశస్త్యమైయున్నది. మాతృదేశభక్తి స్వాతంత్ర్యరక్తి సాహసౌదార్య ధైర్య శౌర్యాదివ్యక్తి వీనిని పుటపుటయందు పద్యపద్యమునందు ప్రకటించి యాయారసముల చక్కగా పోషించి యాంధ్రులను కంతతోళుందే మృదుమధుర మధుధారా కవిత్వరసాను మోదులనుగా జేసిన ఘన కావ్యకళానిధిగారి జన్మము ధన్యమైనది.

మనభాషలో చారిత్రిక గ్రంథములు చాలతక్కువ. విప్రనారాయణునివంటి మునుల జీవితములు మాహాత్మ్యముల తోనిండినవి. రామరాజీయము కృష్ణరాయవిజయము వంటి గ్రంథముల విశ్వసనీయములగు నంశములతో గూడికట్టని అట్టివో నటశరాజాదుల శావియుత చారిత్రక పరిశోధన చేసి వాని యాధారములతో సహా వ్రాస్తున్నెప్పటికెవరించినము. కథాభియుచి యందు లోపముకలిగింపనిక యుక్తివక్తి సర్వదా ప్రశంసాపాత్రమైయున్నది. ముఖ్యముగా టాడ్ అను అంగ్లేయుడు రచించిన „రాజస్థాన్" అనుచరిత్రమే యీప్రబంధమునకాధారపడియున్నది.

ప్రబంధమున్న జ్ఞాపకము వచ్చెను అప్పకవి నిబంధనల కెవరి లోబడకపోయెను అష్టాదశవర్ణనములు. బంధకవిత్వము. శబ్దాలంకారములు, చిత్రవిచిత్రరచనలు, ద్వ్యర్థులు త్ర్యర్థులు, కొన్ని కడగ్రంథము సంపూర్ణార్థాభంగము కలిగించును. మధ్యయుగకవులు పిచ్చిగా హెచ్చుగావర్ణించిన శృంగారము, అంగవర్ణనము, ఈ పాలంథనాను లింపులేవు. దానికిపర పూర్ణముగా వినుగుడునందగు వీరరస మొక్కటేయిందు గ్రహింపబడినది. అదియే మనకిప్పు డపసరమైనట్టిది. అదివచ్చుటచే మనము వచ్చినట్లు. పూర్వము ఇకముందు అలంకారికులు „వీరోరసో విరసివ" అని నియమింతురుగాక

కథానాయకుడు అక్బరుకాలీనుడు, అక్బరు ప్రబలప్రతాపస్ఫూర్తి సర్వహిందూలోక సంపూజ్యుడు, రాజపుత్రస్థానమందలి మేవాడురాజా, రాజోచితలక్షణుడు అగు రాణాప్రతాపసింహుడు. ఇతివృత్తము కొలదియేసినతో [౧౦౦ వేలసేనతో] సుమారు ౩౦ లక్షజనకల్గి సువ్యాపిక హిందూ దేశమునకు ప్రభువగు అక్బరుచక్రవర్తితో ౨౫ ఏండ్లు పోరాడి అడవులందు కులకులములవియు ఏకాకియై తరుమబడి ముమ్మపాలు ఆకలికానీలు పిల్లలకు సహచరములై నుండినను కట్టబడ్డలేక పొట్టకుకూడులేక ఘలనాలమాడినను దారోహమ్మదవక యుద్ధము జేసి తుదకు రాజపుత్రస్థానము వంతయుగెలిచి యక్బరుసైన్యములనోడించి హిందువుల స్వాతంత్ర్యమును హిందూ స్త్రీల పాతివ్రత్యమును హిందూమతపవిత్రతమును గాపాడిన పురాతనచరిత్రము. ఇట్టిచరిత్రము ప్రాచీన పౌరాణికుల వాసనలకన్న హెచ్చుకావున్నను సమాన గౌరవమున కర్హమనజెల్లును. కవియేయిట్లు సత్యమును ప్రకటించినారు

„పురజుల కి జ్ఞయముమాని మాదేండ్లు శ్రీహరి
కృష్ణుండు పడినకష్టముల నెఱిగి
పదునాల్గబ్దముల్ వనవాసమునరాము
చంద్రుండుపడిన కష్టముల నెఱిగి
పదియుమూడేండ్లుగా బాండవుల్ గహనాంత
రములలోబడిన కష్టముల నెఱిగి
యిరువదిమూడేండ్లీ వీవలి గుటుంబ
బముతోడపడిన కష్టముల నెఱిగి
తారతమ్యంబుచూచిన నరియుడును
అక్కగాథాపదావర మైననను
చరితమున నొక్కట్రుటికొక్క చరణమునను
సాటిగాకనిగొంకతి చాటనేర్తు.

— పుట. ౪౭౬.

తురకరాకొమ్మమును అకుబ్బరుకో పాతకము పారవశ్యమందును. హల్దీఘాట్ యుద్ధసందర్శనమున

అచలోపమాన దేహాభీలయూవన
ద్విపసమూహము ఘూరిల్లంపిహితములు
జగదేకవిక్రమోజ్జ్వల రాజపుత్ర వీర
కదంబవింహ గర్జా విరాజ
మహితసైంధవ దర్పహారికోషిత తురుష్క
తురంగ బహుళ హేషాస్వనంబు
అనిలఘాటీ చలితాసంఖ్య నార్ష్య,
కేతన జాత పటపటాత్క్రమరవము
గీ. తురకల వరంగిగుముల యుద్ధురరవంబు
ఖిల్లుభటులోదండ హోరిధ్వనులును
రెండుసైన్యంబులకు రేగుడిండిమరవ
మట్టి మిన్ను మన్ను కమూసట్లుగొసె

పుట ౧౫౮

అనివర్ణింపుచోగలుగు వీరావేశము

తనవారోడుబు రెండునేల్ ధటులు చెంతం
గొల్వగా సింహాగ
ర్జనము జేసి యఖండ కర్పరము పిచ్చుగా
బడిదాదూక, ద
ద్ధ్వనియుల్ వ్యత్యస్తవు నట్టహాసముటు త్రోత
ద్వయద్వయాల్ జీల్చి నిం
డెను నాకెంద్దని తేజసింగుగని గుండెల్
(వీరి మ్లేచ్ఛాళికి) పుట ౧౬౧

అనుచో భీభత్సమును

అతిభయంబుగ ఛెల్లు రేగి విభిదం బైమూగి
యూసర్వ భా
రతదేశంబును ముంచికైక మహోగ్రం
బైన దాస ప్లంధకా
రగతిన్ దేవునిదృష్టికూడ నడుమా గ్రీంబున్
జొరకలోవిను
శ్రీనతి సంధించెదు పాపికాల మనుదెంచెన్
దాచి యెట్లోర్తునో పుట ౪౭౮

అనుభోగమును జమవునప్పు దుఃఖనిరిచు కరుణము

. అకాపట్యము లాదరస్మితములా యోదార్య
మా విస్మయమా
హా కాల్ జెన్రిక్కులు నాచమూవిభవమా
మ్రుప్పాప్తు సేవింపటల్
నాకొండలకొల్పి పట్టనములన్నన్,
మీరు నీల్గుండునో
నాకొండలుపోలె సౌఖ్యమిదుకాం
తస్థానముల్ లేవుపో"

అనుప్రాసానుప్రాసాత్మకములలో నిష్యాంతరంత్రరతి యట్టివివందలకొలది గాజబిలి యాపరదింపనలయునిన నికావ్యమును వతశ్యము నామాల్రగముగా పఠింపవలసియుండును

గ్రంథమంతయునిర్వ చనమేయైనను కవియొక్కచోట నైనను కుంటిపడక, శ్రుతికటువు జబ్బుయల్లిక ప్రులిమిబుమ్మట కైతెచ్చిపెట్టికొనిన పాదపూరకములు ఎందునుగానరాకుండుట కొక్కప్పాతిశయము. బెందడి బిలకులు లేకయేత్రిప్పమలచిన రాళ్లతో నాకట్టినకవితాభవ్యాలయమిదికాశ్వతముగానిలువకుండునే

కవిత్వమందు దోషములు కొనరాపు అదేపని గానూద్చ్ని పరిశ్రమము జేసినవారికి అప్పకవి శాస్త్రానుసారముగా శేఫశకటరేఫమైత్రివంటి వొండు రెండు కానవచ్చినకానవచ్చుగాక అవి మాదృష్టిలో తప్పులుకావు.

నాటకమందువలె కవిగారు ఇందువచ్చుపాత్రముల గుణపోషణము చక్కగాపాటించియున్నారు. రాణాప్రతాపుడు అతనిరాణియగు పాతివ్రత్యదీవి సలుంబ్రాపతి, ఝిల్లునాయకు, నూకి, అక్బరు, మానసింహుడు, అబ్దుర్రహిమాన్ ఖానాసాహి, పృథ్వీరాజు మున్నగువారి గుణపోషణము వ్యక్తిత్వము చక్కగా నిరూపింపబడినది. అక్బరు చక్రవర్తిని ఆంగ్లచారిత్రికులు ఉత్తమోత్తమునిగా వర్ణించినను నిష్పాక్షికదృష్టితో పరిశీలించిన చరిత్రలన్నియు త్రిప్పి వ్రాయవలసివచ్చును. శతృవులను సంఖ్య నేటికిని రాజపుత్రస్థానమందు భార్యప్రమాణముగా భావింపబడుచున్నదని టాడుచరిత్రలో చదివినట్లు మాకు జ్ఞాపకము అక్బరు రాజపుత్రుల యుద్ధములో బంధీ వారిజంధముల తూకము వేయించగ శతృవులుతులదొర్లినవి దైయిన్యము కలదు మరియు నితడే హిందూస్త్రీలను వివాహమాడి ముసల్మానులతో హిందువులసంబంధములకు మార్గముచూపి హిందువుల భంగపఱచెను. ఈస్త్రీలను మత్రోజాముషచే చెడిచెనని యు టూక్కుపా సేనాడు ఇట్టివానికన్నప్రసిద్ధముగా తనద్వేషములను బ్రకటించిన ఔరంగజేబు మేలుకాదా'

ఈగ్రంథమందు అందంపు బంధిసాహితులు ఇమిడ్చినవి. „ఎలుకలదాడి కోడితనయుంటికి నిప్పుడు కూళయిం దురే" „ముంమన్నది మనపల్లెపంటుగ ' „వేప్రలాచి కొత్తైనను లోలఖాచి......" ఎద్దెననన్న శిశుక గొట్టినుపందు గట్టుడు" మున్నగునవి నిదర్శనములు

ప్రతాపుని గుణములనంతముగా వర్ణింపబడినవి. అందొకపద్యమును జూడుడు.

తెలుగవీరణముల దగులుకొన్ని నుర్వధర్మ
త్యాగయూచరింపంగబోడు.
తినతిండిలేక కుండేడునప్పుడైనను
దైవభక్తియొకింప తగలనీడు
అనుపమాన ప్రవర్తనముసజగమున
కాచార్యుడైయుండెను యలరివాడు
స్వాతంత్ర్యసమరదీక్షానిబద్ధ
త్సుడై సతతోపవాసముల్ సలిపెవాడు
కలియుగంబునవిట్టియోగ్యతనుగనము
పెట్టినవినన్న జగముభావింపుగాక
యవకులంబు గాలించిచూచిన ప్రతాప
వంశిటిమహాపురుషుడుండడనివచింతు పుట ౪౫౦.

ఇట్టియుత్కృష్టగ్రంథము సర్వాంధ్రలోకమందు భాగ్యత్తముగా నాదరణీయమై వెలయుగాతయని గోరుచున్నాము. ఇట్టివే యింకకొన్ని ఇలహాసికముల వ్రాయదగినవున్నవి. దుర్గాబాయి శివాజీ, అళియరామరాజు కృష్ణదేవరాయలును విచిత్రతవలెనే యాంధ్రకవులెన్నడు వ్రాయుదురో యేమో'

## జాబులు

## రాబోవు ఆంధ్రమహాసభ

[దివాకరుడు]

అంధ్రమహాసభకు అనుజ్ఞలభించినదన్నమాత్రాన అంధ్రులకుగలిగిన సంతోషానికి మేరలేదు. విశేషంగా దాన్ని జయప్రదముగాజరుపుటభారము అంధ్రిప్రముఖులపై నాధారపడియుండి ఇట్టికథతోగ్గల్లులో జరుపబడవలయునని కొందరభిప్రాయపడియుండిరి గానిపట్టము మెట్టులోనిసభయొక్క గమావేశము జరుగునని తెలియవచ్చినది. అయినను. దేవుడేదియొనర్చినను మేలుకేయనలోకొక్కి భవుసరించుదము.

ఈసభనుజయప్రదయుగాజరుపుటకేవిషయము అంధ్రిప్రముఖులపైనాధారపడియుండి, అంధ్రిమహాజనులుకొందరు తమఅభిప్రాయములను, సూచనలను ప్రకటించినారు. దేశము బడినసూచనలుఇంకను కొలవబడితేయున్నవి. కాబట్టికొన్ని విషయములు నేనుకూడ వ్రాస్తాను.

సభజరిగింవంటే జరిగిందోయిత్యాక్షేపంతలో మాత్రము తృప్తిపడకూడదు ఇప్పుడి ఆంధ్రమహాసభ అంధ్రజాతికిచూడిన మార్గములోనున్నది కాబట్టిఇట్టిసభను జయప్రదముగా జరుపుటెట్లుఅనేప్రశ్న సామాన్యమైనదికాదు

ప్రప్రథమమున సభయొక్క కార్యక్రమము విశదముగాంటప్రిలో ప్రకటింపబడుచున్నను, ఆంధ్రి మహాశయులకు ఆరకుగార్యక్రమము తెలిసియుంచవలయును, సభలో నెట్టితీర్మానాలు నిర్ణయింపబడును, ఎట్టిశీర్షికలనుగూర్చి ఉపన్యసింపబడును. ఎట్టితీర్మానాలు ఎంతకాలమువ్యాబద్ధము? ఆనేవిషయాలనువిశదీకరించిన „ఇదిగిద్దము. అదిమైదానము" అనేపారశిలో కొక్కి బోధకదుతుంది, లేకుంటేదక్షులుగొట్టాను తీర్థయాత్రికులోతేదేవునిని చూడక మరలివచ్చుటే తటస్థించుతుంది.

రాజకీయములలో మనసుబనేలేదు. ప్రవాదేత్రమ్యబడక హాతేష్ఠాధరాజ మెక్కడి నిర్మించుతారు? రాజకీయములు తడుల తేమగిలినవికేయుభారతాలున్నవి. మొదటిప్రశంస విద్యానిజాంరాష్ట్రియాంధ్రులలోనివిద్యాభివృద్ధికై జరిగిన ప్రయత్నములు, జరుగబోవుపనులు, కర్తవ్యకార్యక్రమము వీటినిగూర్చి ఆంధ్రప్రముఖుల అలోచించవలయును దేశ మభివృద్ధిచెందుటకు దేశచరిత్రకే కారణమంటారు కాబట్టిచరిత్రవాఙ్మయాభివృద్ధికై జరిగిన యుద్యమము లేవి? స్థాపింపబడిన పరిశోధనమండలులేవి? స్థాపించబడవలసినమండలులేవి? పరిశోధనా ప్రయుక్తులేవరు? వారిని ప్రోత్సహించు టెట్లు!

ఇకమతాభివృద్ధిఅనే ప్రశ్న యుద్భవించుతుంది. హిందూమతస్థితిగలవర్ణింపదరముకాదు, నానాటికిగుంటుచున్నది. కొనగాలివానలచే విక్కిపోయిన వానను బయటికీడ్చి, తీరముపై నెక్కించుట నేప్రశ్ననుగూర్చి చర్చించాలి. ఇకముగిలిన విహారఖుకమురాచారములు, సంఘాచారములను దిద్దుకొనుట, బాల్యవివాహాలు; వితంతువివాహాలు, జాతీయతారతమ్యములు హరిజనులసమస్య. మొదలుగాంగలయీవిషయములన్నియు నిష్పక్షపాతబుద్ధితో చర్చింపబడవలె. ప్రస్తుతకాలపరిస్థితులను దృష్టిలోనుంచుకొని భూతకాలప్రక్కిబప్రరాజాదులచరిత్రలనుదిద్దుకొనుటయే బుద్ధిమంతునిలక్షణము కానప్రస్తుతము నిజాంరాష్ట్రాంధ్రులపరిస్థితులను విచారించి ప్రోగ్రామ్ చేయవలె ఇంక మిగిలినతెలుగువారితో అన్యోన్య సంబంధములు' కావలసినజాగరూకత జీవితయాత్రకు కావలసిన సౌకర్యములు యున్నసౌకర్యములు, సమకూర్చబడవలసినసౌకర్యములు, ప్రత్యే

[illegible]

## బ్రహ్మస్మృతి వ్యాఖ్యాయనికా

[illegible]

ఇట్లు

[illegible]

[illegible]

[illegible]

## దీపావళీ పుష్పముహోద్దేశ్యము

[illegible]

[illegible]

ఇట్లు

[illegible]

[illegible]

కల్యాణవస్థానం

## జిల్లాల వార్తలు

## శ్రీరాములవారి వెండిమీసాల దోపిడి.

సీతాంమ్మవారి మంగళసూత్రముతోపాటు

(ఒకవిలేఖరి)

[illegible]

[illegible]

[illegible]

## చెరువునిండ నీటిచే నెరలుగొట్టుట

నేలకొండపల్లి రైతుల మొఱ

[illegible]

ఇట్లు [illegible]

## రుక్మిణీవల్లభ స్మరణ

వెల్లముకొండ నరసింహాచార్యులుగారు

[illegible]

మ. మురళీనాద వినోద! భక్త హృదయా మోదాస్పదా [illegible]
తరుణీ మానస పుండరీక సదనా! [illegible] త్యావళీ జీవనా!
[illegible] లోచనా! నిఖిల [illegible] కృదోద్భవా!
[illegible] భవాది దివ్యగతీ! కృష్ణా! రుక్మిణీ వల్లభా!

మ. [illegible] నీ పూర్వపు స్నేహితున్మరచి యున్నావా? యిదే [illegible]
[illegible] దీనావనా! [illegible]
[illegible] బాహుప్రియా! కృష్ణా! రుక్మిణీ వల్లభా!

మ. [illegible] మున్నాము గా
[illegible] చేసి [illegible]
[illegible] జూడంగా
[illegible] కృష్ణా! రుక్మిణీ వల్లభా!

శా. [illegible]
[illegible] సౌఖ్యంబేదు [illegible]
[illegible] నిలలో [illegible]
నా [illegible] వేడెదను కృష్ణా! రుక్మిణీ వల్లభా!

మ. హితుండర్క మిత్రుడ భక్తుడు [illegible] భృత్యుండ [illegible] జనా
[illegible] కరుణ [illegible]
[illegible] నా మమును [illegible] గీర్తి [illegible]
[illegible] భక్తి [illegible] కృష్ణా! రుక్మిణీ వల్లభా!

## పేరూరులో చిలుకపురుగులబాధ

స్వ. వి.

సూర్యాపేట తాలూకాలో చేరిన ఈ గ్రామము కుసుమూర్తి స్టేషనుకు మైలు దూరములోనున్నది. ఈగ్రామము చుట్టుపట్టుల చాలు స్థలములను చిలుకపురుగులు పండగములు భక్షించినవి. సమీపమందలి కుసుమూర్తి గట్లలో నివసించుచు అహోరాత్రము దినముల్లో వాటి బారినుండి కాపాడుచు పంట దూడలు చంపి ఫలహారము చేసిపోవుచున్నవి. పేరూరు పోలీసుగారగు బసిరెడ్డిగారి రెండు గుర్రములు చంపబడెను. ఈప్రకారము గాపనులు చాలకష్టమైనవి. జిల్లా అధికారులు శీఘ్రముగా తగు సహాయముచేసి రైతులను రక్షింపగలరు.

## ఆలంపూరులో కల్లారువ్యవహారము

### వానలు లేవు

రెండుమాసములనుండి వర్షములులేక, పంట లెండిపోయి, రబ్బీపంటలవిత్తనములు కూడ వేయుటకు పదునులేదు. రైతులు చాల భయపడుచున్నారు ఈ తాలూకాకు గడచిన నాలుగుసంవత్సరములనుండి పంటలు సరిగా లేవు. మంచిమంచి రైతులు అప్పులపాలై పాహాకారబాధలు పడలేక వెడిపోవుచున్నారు.

### హోలీ చెలామణి

ఈ తాలూకా కర్నూలు జిల్లా సరిహద్దుప్రాంతము అగుటచే కల్లారువ్యవహారము, పన్ను లేకుండ హోలీ చెలామణి జరుగుచున్నది. కాని యీటీపల లేక్కలన్నియు హోలీలతో ముండ్లు వేసినచ్చిన పద్ధతులను ఉపయోగించుచున్నారు. ఇదిచాల ఇబ్బందికరమైనదని రైతులకు నష్టదాయకమైయున్నది.

### బహింస కాళీయగుట

[స్వ. వి.]

ఇదివరకు వాండేను ముదలుగాంగల ప్రాంతములలో ప్లేగు వదలియుండెను, ముద్దోలు తాలూకా యెల్లుదనుకు. అనంతరము బహింసలోకూడ వ్యాపించుటారంభించెను. సుమారు నెలదినములనుండి రెండుమూడు దినములలో జరిగెను. డాక్టరుసాహెబు గ్రామమును ఖాళీ చేయవలెనని ఆజ్ఞాపించెను. పురజనులు కొందరు గుడిసెలు వేసుకొని, బయట నివసించుచున్నారు. ముద్దోలు తాలూకాలోని గ్రామములలో సర్వసాధారణముగ ప్లేగు యున్నది.

### గణపతి ఉత్సవములో పోలీసు అధికారులు

(స్వ.వి.)

బహింసలను పురము ముద్దోలు తాలూకాకు కేంద్రస్థానమని పాఠకులెరిగియేయుందురు. దీనిజనసంఖ్య సుమారు పదివేలు.

ఇట్టిబహింసలో భాషాభిమానులేమి దేశాభిమానులేమి, మతాభిమానులేమి, త్యాగధనులేమి, చాలవరకు గలరు. ఆట్టిదేశసేవపరాయణులలో నాగునారాయణగారు ప్రశంసనీయులు. వీరివిషయమై నాగులపూర్ మహారాష్ట్రములో "నాగు" అనగా తెల్పులియనియర్థము, తెల్లువారినామము, వారలద్వితీయ నాగునారాయణను, శక్తిసామర్థ్యములను చాటుచున్నది. గణపత్యుత్సవము అగిపోయినప్పుడు, వీరు సర్వవిధములపాటుపడి, మరల ప్రభుత్వము వారి అంగీకారము బడసి, గణపతిమండలిని స్థాపించి, ప్రతిసంవత్సరము అత్యంతవైభవములతో జరుగు ఉత్సవమునకు గారణులైరి. వీరేకాక, బాబురావు, గణపతిరావు మొదలగు భాషాభిమానులు ఉత్సవమునందు పాల్గొనుచుందురు. ఉత్సాహము, జాతీయ, సుప్రసిద్ధమగు చారిత్రక అత్యంతశిల్పనైపుణ్యాతిశయమును జాటునదియగు గోపాలకృష్ణమందిరములోని ఉత్తరభాగమునందలి గృహమునందు వినాయక స్థాపనము గావింపబడెను. ఆదివసమందే శుభలేఖలు ముద్రింపబడి, స్థానికప్రముఖులకు పంపియుండుటచే, స్థానికపురజనులు, అధికారులెల్లరు సకాలమునకు ఆహ్వానించి, వినాయక స్థాపనోత్సవము జయప్రదముగా జరిపిరి.

అనంతరము ఆయిదుదినములవరకు ఆలయములో, ఉత్సవములు, గానసభలు, భజనలు, ప్రార్థనలు, హరికథోపన్యాసములు తర్కవాదములు, భగవద్గీతాదిపారాయణములు జరిగినవి. [illegible] సంగీతసామర్థ్యము ప్రశంసనీయము, ప్రతిదినము [illegible] ఉత్సవములు, విగ్రహముల ఊరేగింపు, అయిదవదినమున గణేశ నిమజ్జనము, చంద్రోపవనమునందు సభాపతికి గొంపోబడెను. అట్టితరి జరిగినపోలీసుచర్య చాల ఉత్సాహకరమైనది. సుమారు ఆయిదు వేలప్రజలకు పైగా ఉత్సవములో పాల్గొని యుండిరి. స్థానిక పోలీసుశాఖాధికారులే గాక, నాందేడు కేంద్రస్థాన పోలీసుశాఖాధికారులుకూడ వచ్చియుండిరి. ఇట్టిఉత్సవకార్యక్రమము చక్కగా జరిగి, ఉత్సవము జయప్రదముగా ముగిసెను.

### స్త్రీ బావిలోదూకి చచ్చుట

హన్మకొండలో సాలెకులమునకు సంబంధించిన యొక స్త్రీ బావిలోబడి మరణించెను. వయస్సు సుమారు ౨౫ సంవత్సరములు. బావిలోనుండి తీయబడిన తరువాత, చెంతనుండు రూపాయలను నగలను మూటకట్టుకొని, కట్టుచీరలో కాళ్లకు కట్టుకొనియుండెను. బావిలో పడుటకు గారణమేది యును తెలియ వచ్చుటలేదు. కడుపుకొప్పిచే బాధపడుచుండెడిదని లోకులు చెప్పుచుండిరి. ఆమెమరణమునకు ముందే భర్త ద్వితీయ వివాహము చేసుకొనుటచే, మరల వివాహము చేసికొనవలెనని చింతపడెను. పోలీసువారు పంచనామా చేసినతర్వాత, శవము తత్సంబంధీకుల కప్పగింపబడెనని తెలియుచున్నది.

## మహబాదు చాకలివాండ్లకష్టములు

(విలేఖరి)

ఇచ్చట చాకలివాండ్లు తమతో తమాష్ట్రిలుదారు, పేష్కారు, ముల్కీలు మొదలగువారు చాకలివాండ్లతోను వాండ్లఅధికారులతోను విపరీతముగా వెట్టిచేయించుకొనుచున్నారని పెట్టుకొనుటకు ౧౦-౧౧ మంది హైదరాబాదునకు వెళ్లి తమకష్టములన్నిటిని వివరించుచు ౧౦ దినములక్రిందట శ్రీ రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారికి మరియు సర్వఖాను గారివద్ద మొరపెట్టుకొనుచు దరఖాస్తు పెట్టుకొనిరి. శ్రీవారు వెంటనే అవ్వలుతాలూకదారు గారికి వ్రాసి ఈ అన్యాయమును వెంటనే తొలగించుటకు వ్రాసిరి. చాకలివాండ్లు తాలూకదారు గారివద్దకు వెళ్లి మొఱ్ఱపెట్టుకొనిరి. వారు తమాష్ట్రిలుదారు గారికి వ్రాసిరట.

ఆరమ దినము లైనను మరిగలుతాలూకదారు చేయలేక కొందరు తమ దినములక్రింద నగరమునకు పోయిరి. మరల తాలూకదారు గారివద్దకుపోయి మొఱ్ఱపెట్టుకొనిరి. తాలూకదారుగారు తమాష్ట్రిలుదారు కిర తమకు ఇట్టిశక్తి చాలదని ఆదివేయవలసినదని రెండవసారి హుకుము యిచ్చిరి. మరల వారు సాక్షులను విచారణకొరకు పంపుచున్నారని తెలిసినది. దీనివలన చాకలివాండ్లకష్టములు తగ్గునాయని సందేహముకలుగుచున్నది. ఇట్టిపరిస్థితులు ఎన్నియో పోట్లు కన్నవట. సర్వఖాను వీరనాదారి పేదలకొరకు మంచిగస్తి జారీచేసినారు దానిలో బలోతాదారు (చాకలి, మంగలి, మొదలగువారు) చేయవలసినపని యేమి యో వివరించియున్నారు.

సర్వఖాను యిలాకా మన మ. ఘ. వ. ప్రభువుగారి స్వంతపాలనలోనిది. మన ప్రభువుగారు పేదసాదలయందు అపారదయగలవారు. వారియిలాకాలో ప్రజలకు ఏదైన కష్టము కలిగినచో ప్రభువుగారు సహించుకొనరు. కనుక సర్వఖాను ఉద్యోగస్థులు జాగరూకతకలిగి యుండవలయును. ఉండని చో ప్రభువుగారి ఆగ్రహమునకు పాత్రులగుదురు.

ఉద్యోగస్థులు ఇకనైన తెలిసికొన్నుకొనుటయుంచిరి. ముందు వీరి వైఖరి యెట్లుండునో చూడవలసియున్నది.

## అబ్కారి వేలం సమయంలో నాటకాలు

### దుర్గాథియేట్రికలు కంపెనీవారి అదృష్టము

(విలేఖరి)

మంచిరాల ౧౦-౧౦-౩౮

ఈగ్రామములో సుమారు ౧౪ మాసమునుండి శ్రీరామ దుర్గాథియేట్రికల్ కంపెనివారు తమనాటకముల సుమారు ౨౦ నాటకములను ప్రదర్శించిరి. యీగ్రామము ఒక్క అడవి ప్రదేశములో యున్నది. సుమారు ౧౦౦ గృహములకంటె ఎక్కువలేవు. అట్టి నిర్జనప్రదేశములో తామునిలబడి కొన్ని నాటకములు జయప్రదముగా ప్రదర్శించినారంటే, వారి ధైర్యసాహసములకు మెచ్చవలసియున్నది వారిఅదృష్టమునకు సహాయముగా అబ్కారివేలములు గవర్న మెంటువారు యీసమయములో యీగ్రామమున యేర్పాటుచేసియుండిరి. గవర్నమెంటు పెద్ద ఉద్యోగములు ఎల్లరు వీరినాటకముల వీక్షించి ప్రోత్సాహము కలుగజేసిరి.

వారియందు ప్రేమగలిగి ఆదరించిన శ్రీయుత [illegible] రంగారెడ్డిగారు వీరికి గృహనిర్మాణముకొరకు ౫౦౦ [illegible] ౧౦౦ [illegible] గంజం చ [illegible] ముందటిఖాతా ధర్మముగా ఇచ్చినారు. మిక్కిలి ప్రశంసనీయము.

యీకంపెనివారు కష్టపడుచుండెరి చెన్నూరుటపు గ్రామమున తమ ప్రదర్శనముల గావించుటకు వెడలుచున్నారు.

### బాగేఅంలో గ్రంథాలయస్థాపనకై ఆలోచన

ఈనెల హన్మకొండలోని బాగామ్నలో (పురవిహారకు దాశ్య నవమనందు) హేకటపహిరంగసభ జరిగెను అందుస్థానిక ప్రముఖులు, విద్యార్థులు, విద్యాశాఖలను బరీక్షించుటకు వచ్చెంచిన, విద్యాశాఖాధికారులును, మౌల్వీలు మహమ్మదుఖాను గారు, తదితర శాఖాధికారులుకూడ యుండిరి. అందునగరాభివృద్ధి సూచనలన్నియు గావింపబడెను అప్పుడు గ్రంథాలయముల ఆవశ్యకతను ప్రశంసించుచు, హన్మకొండలో గ్రంథాలయములున్నను, అంతగా ఉపయోగపడు గ్రంథాలయము స్థాపింపబడవలెనని, సర్వజనులకొక గ్రంథాలయస్థాపనము కావలెనని యు, అందులో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు గ్రంథాలయములు వాని ఉపశాఖలుగ భావింపబడవలెననియు ఆయ్యెడ, ఇట్టి బాగేఅమ్నాలో స్థాపింపబడిన పురజనులకు సౌకర్యములన్నియు లభించుననియు, సూచింపబడిన అనంతరము, సభ ముగిసెనని తెలియుచున్నది.

## స్థానిక వార్తలు

### గాంధిటోపి ధరించగూడదా?

యాదగిరిపల్లె ౬-౧౦-౩౮.

నేను నిజాంరాష్ట్రమందు చేరిన నల్లగొండ జిల్లాలోను కొన్ని సందర్భములచే హైదరాబాదు వెళ్లి అచటనుండి నిన్నటిసాయంత్రము ౫-౩౦ గంటలకు కాచిగూడ స్టేషనులో దిగితిని. వెంటనే ముగ్గురు పోలీసుజవానులు వచ్చి నన్ను "నీపేరేమి? ఏయూరికిపోవుచున్నావు? ఎచటికి వచ్చినావు? రాత్రి ఎచట నివసించెదవు?" అని ప్రశ్నించిరి నావెంట ఇంకా కొందరుండిరి వారినిమాత్రము పోలీసువారు ప్రశ్నించలేదు. నాయందు మాత్రమే వారిదృష్టి యుండుటకు కారణము నా గాంధిటోపి పడియుండవచ్చును. మహోన్నతమహిమగల నిజాము రాష్ట్రములో స్వదేశీయులుగూడ గాంధిటోపీధరించవద్దా? అనుమానాస్పదముగ చూడబడుదురా?

—ఒక బాటసారి.

### చక్రహరి నరసరాజుగారి కేసుతీర్పు

#### కొల్లాపురం సర్కిలు యిన్స్పెక్టరుపై బలమైన రిమార్కు

(స్వ వి.)

ఈకేసు సన్ ౧౩౪౬ ఫసలి పర్వర్దిగాలమందు జటప్రోలు సంస్థానపు అదాలతు [జిల్లాలో] విచారింపబడుచుండి, ఆఖరునెలలో అదాలతు పేష్కార్, మొదలగు కమిటీ చేయబడినది.

ఇచ్చట శ్రీయుత గౌరవన్యాయాధిపతులగు పింగిళి వెంకటరామారెడ్డిగారి యిజ్లాసులో తా॥ [illegible] అబాన్ వ్ర ౧౩౪౭ ఫ. నుండి తా॥ [illegible] అబాను వరకు క్రమముగా విచారింపబడియుండెను. వాదు బహాసు ముగిసినది. ఈకేసులో వాదియగు శ్రీయుత చక్రహరి నరసరాజు హైకోర్టువకీలుగారి పరముననుండి విఖ్యాత న్యాయవాదులగు శ్రీయుత వెంకటరంగారెడ్డి హైకోర్టువకీలు గారును, నేరస్థుల పరమునుండి శ్రీయుత పి. యాదగిరి ఎల్. ఎల్. బి. హైకోర్టువకీలు గారును కడుంగడు శ్రద్ధతో పనిచేయుచుండిరి తా॥ [illegible] తీర్మానము వినిపింపబడినది. నేరస్థులలో, వాలిగాడను వానికి ౩ సంవత్సరములును [illegible] గానివానికి ౪ సంవత్సరములును కఠినశిక్ష విధింపబడినది.

స్థానికపోలీసు కొల్లాపురము సర్కిల్ ఇన్స్పెక్టరు మహమ్మదు అబ్దుల్ రహమాన్ సా॥ ప్రవర్తనను గురించి బలమైన రిమార్కు చేయబడినది. సర్కిల్ [illegible] వారి ప్రవర్తనయందు [illegible] కేసును కలిగించుకొనుటకు సంస్థానపు బాధ్యతాయుత అధికారులకు మరియు సదరు రాజముసా॥ బహద్దరు కొత్వాలి అధికారికిని ఒక్క [illegible] నకలు పంపుటకు ఆజ్ఞాపింపబడినది.

ఇకముందు బాధ్యతగల అధికారులు పోలీసువారి ప్రవర్తనను పెట్టుసవరింప ప్రయత్నించెదరోయని బహుజనులు నిరీక్షించుచున్నారు.

# ప్రభువుగారి జన్మోత్సవము విశేషాలు

### సైలువే వర్కుషాపువారి అభినందనము

ఏబదియవ జన్మదినోత్సవ సందర్భమున వర్కుషాపు వారు మ. ఘ. వ. ప్రభుగారిని అభినందించిరి.

### బంజారా కాలనీలో అభినందనము

ఈసంవత్సరముకూడ బంజారా కాలనీవారు ఇంటింటు దీపములు వెలిగించి ప్రభువుగారి జన్మోత్సవ విషయమున సంతోషము తెలిపిరి

### ధూలిపేటలో అభినందనము

ఇచ్చటి వీరభాను ప్రస్తకాలయములో ఒకసభ వనిహారశింగు బి ఏ. ఎల్ ఎల్ బి గారి యధ్యక్షతతో సభజరిగినది. ప్రభువుగారి యోగ్యత ప్రశంసింపబడినది.

### ఖైదీలకు విందు

జన్మదినమునాడు ౧౬౦౦ మంది ఖైదీలకు ఉదయమున పాయంత్రమునను పిండివంటలతో ఆయామతస్థులకు ఇష్టమగు విధమున భోజనములు పెట్టబడెను. అంతరేను ప్రభువుగారికి దీవనలిచ్చిరి

### హిందువుల రాజభక్తి విజ్ఞప్తి

ప్రభువుగారి జన్మదినోత్సవ సందర్భమున రాజాబహదూరు బన్సీలాలు, రామచంద్ర నాయకు బారిష్టరు వామన నాయకు, రాండయా మాన్సిరాం, శ్రీనివాసరావు,శర్మ బారిష్టరు గార్లు హైదరాబాదుహిందువుల పక్షమున ప్రభువుగారియెడ తమరాజభక్తిని తెలుపుచు తార పంపుకొనిరి.

---

### ప్రభువుగారి మనుమడుగారికై రోడ్డుసౌకర్యము

#### బల్దాకొత్వాలుగారిపేర ఫర్మాను

వీరు ప్రతిదినము ఉదయము ౭-౪౫గంటలకు బెలాకష్టా నుండి వెళ్లి ౧౧గంటలకు తిరిగివచ్చుచుండెదరు. సాధారణముగా చాదర్ఘాటు, అఫ్జలగంజ్, కారవాను, ముషీరాబాదు మార్గమున వెళ్లెదరుగనుక ట్రాఫిక్ ఏర్పాటుల చేయవలయునవియు. సీటీ ప్రతుల్లు వేయవలయుననియు బల్దాకొత్వాలుగారిపేర ఫర్మాను జారీఅయినది

---

### బిరుదుదొరికినందుకు విందు

తిరుపమారుడగు ఖాజాప్రసాదుగారికి „రాజాబహద్దురు" బిరుదుదొరికిన సంతోషమున శ్రీప్రధానమంత్రిగారు వారికి విందుచేసిరి.

---

### స్వాతంత్ర్యప్రకటన పండుగ

౮ దినాడు అసఫ్జాహి రాజ్యస్వతంత్రము ప్రకటింపబడిన పండుగసందర్భమున దేశమంతు ఉత్సవములు జరుపబడుననియు ఆనాడొక కమిటీ స్థాపింపబడుననియు తెలియుచున్నది.

---

# హైదరాబాదులో అఖిలభారత ఆర్య మహాసభ

(„వైదికాదర్శ" పత్రికనుండి)

౧౯౩౮ సం॥ డిసెంబరునెల కుడివారములో ఈమహాసభ నిజాంరాష్ట్రము యొక్క రాజధానియగు హైదరాబాదు నందు సమావేశపరచుట అవసరమని ఆర్యప్రతినిధిసభయొక్క మహాజనసభవారు తీర్మానించియున్నారు కనుక ఈమహాసభకు అధ్యక్షులుగా నుండదగినవారిపేరు ఎన్నుకొని ప్రకాశముమున ప్రకటించినచో మహాసభయొక్క ఏర్పాటులు చేయుటలో అనుకూలముగా నుండును. మహాసభకు సంబంధించిన తీర్మానములను సూచింపప్రార్థన.

విద్యామిత్ర, [illegible],
నిజాంరాష్ట్ర ఆర్యప్రతినిధి సభా
కార్యదర్శి.

---

# [illegible]స్సాలుగారి ఛార్జి గించుట

దీపావళీ పుష్పముభూమాను ప్రిన్సిపాలుగారికి ఇటీవలనొకపండితుండు సైతాం శేరవిద్యానివపత్రికకిది ప్రత్యుత్తరము. మః

# రామచంద్రనాయకుగారి ప్రశంస

### వివేకవర్ధనీ థియేటరులో సభ

౭ అక్టోబరునాడు సాయంత్రము ౫ గంటలవేళ వివేకవర్ధనీనాటకశాలలో నగరముయొక్క [శ్రే] పాల్కూరోటరులసభ సమావేశమయ్యెను. చాలమందివోటర్లువచ్చియుండిరి. ఆనాటిసభకు అధ్యక్షులుగానిర్ణయించబడియుండిన శ్రీయుత పింగిలి వెంకటరామారెడ్డిగారు అనివార్యకారణములవలన సభకురాజాలక పోయినందున తమయభిప్రాయములను లిఖితరూపమునపంపి వానిని సభాముఖమున చదువవలయునని కోరిరి.

ఉపసభ ఉస్మానియాపట్టభద్రుల [గ్రాడ్యుయేట్లు] సంఘమువారివలన సమావేశపరుపబడినది. ఆరంభమున శంకరప్రసాదు బి ఏ. ఎమ్. ఎల్. బి గారు పండిత అంబాదాసు రావుగారిని అధ్యక్షతపదవివహించుటకై కోరుచు ఉపన్యసించిరి దానికి నవాబు అహమదలీఖాన్ ఎం ఏ ఎమ్. ఎల్. బి. గారు అనుమోదము తెలిపిరి. పండిత అంబాదాసురావుగారు అధ్యక్షతవహించి ప్రసంగించుచు శ్రీయుత వెంకటరామారెడ్డిగారి లిఖితోపన్యాసమును చదివిరి. దీని సారాంశమిది:- „శ్రీయుత రామచంద్రనాయకు బారిష్టరుగారు నాక్నేహితులగుటయేకాక ౧౨ సంవత్సరములకాలమునుండి పురపాలకసంఘమున తమకర్తవ్యములను తృప్తికరముగా పనిచేయుచుండిరి దీనిలో ౧౧ సంవత్సరములనుండి ఎక్కువకాలము ఉస్మానియా యునివర్సిటీ పనిజరుగుచుండెను ఇటీవల మ. ఘ. వ. ప్రభువుగారు కొత్తఫర్మానుఅనుగ్రహించినందున కొత్తవిధానముగా పనిజరుగుచున్నది ఇందునకుమనము కృతజ్ఞులము. కొత్తఫర్మాను ప్రసాదించుటయనగా స్వపరిపాలనముయొక్క మొదటి మెట్టెక్కినట్లు. నవకాశమిచ్చుట కర్తవ్యములను చక్కగా నిర్వహించుకొనినచో ముందుకొనసాగుటకు సభాసంస్కరణములంటూనే మనకు మరి మిడివరకు కోరుచున్నప్రకారము లభించగలవు ఈఫర్మానువలన మనకైన రెండువిధములగు బాధ్యతలను ఒకటి ప్రభుత్వమువారియుద్దేశ్యములను దృష్టిలోనుంచవలయును. రెండవది ప్రజలకోర్కెలను గమనింపవలయును. ఇట్టిబాధ్యతగలకార్యమును రామచంద్రనాయకుగారు చక్కగానిర్వహించి పురపాలకసంఘమునకు చాలాసహాయముచేసిరి వీరిని మనము ఎన్నుకొనినచో మంచి ప్రజాహితకార్యకర్తనని ఎన్నుకొని గౌరవించి లాభముపొందువారమగుదుము,"

తరువాత మౌల్వీ అక్బరలీఖాన్ హుస్సేనిగారు నోటిజబ్బువలన తమవ్యాసము వారు శంకరప్రసాదుగారిచే చదివించిరి సారాంశమిది -- మనకులభించినహక్కునకై మనముప్రభుత్వమువారికి ఉత్తమమాటలచేత కృతజ్ఞతచూపుటకాదు, ఆహక్కును మంచిగానుపయోగించుటయే యథార్థమైనకృతజ్ఞత. మనఎన్నికలయోగ్యమైనవిగానుండి పురపాలకసంఘమునకు తమశీలమును కల్పించవలెను. ప్రభుభక్తి దేశసేవానిరతి కలవారిని మనము ఎన్నుకొనవలయును, మనదేశమునేకాక పరదేశములపరిపాలనలోని యనుభవముకలవారు ఎక్కువ ఉపయోగకారులు. దేశీయులందరిని తనసోదరులుగా భావించువాడే యిట్టిపదవికి తగినవారు. తరిగించిపెట్టకూడ ఇటీపనికి అవసరము. కనుక వోటర్లందరు గుణములదృష్టిలోనుండి యోగ్యతముదగువానినే ఎన్నుకొనవలయును.

తరువాత రామచంద్రనాయకుగారు సంభీరోపన్యాసముగావించిరి పురపాలకసంఘకార్యములు, మనకులభించిన హక్కులు ముందురానున్నహక్కులు; యోగ్యత, అనుభవము వీనిప్రాధాన్యత పరదేశములందలి పురపాలకసంఘము లపిర్పాటుల మున్నగునవివివరించి వోటుయిచ్చుటలో విశేషము ప్రభావముగా చూపవలయునని యు నాకేవోటుయివ్వనవసరము తగినవారికియ్యదగునని చెప్పిరి.

ఈయంశములను సంగ్రహముగ మాడపాటి హనుమంతరావుగారు బలపరచిరి

అధ్యక్షులుప్రబోధకరమగు ప్రసంగము సరువాత శ్రీయుత వందనగిరి వెంకటరావుగారు (ఉస్మానియా పట్టభద్రుల యూనియన్ ఉపసభాకార్యదర్శి) అధ్యక్షులకును, వక్తలకును శ్రోతలకును నాటకశాలయజమానులు దేశభక్తనాయకునాయకునకును కృతజ్ఞతను దెలుపుటతో సభముగిసెను.

---

### [illegible]లు ముందుగావచ్చుట

[illegible] నెలవి [illegible] మాసమును, బహుమను నెలవి ౨౧ బహుమనునుండి [illegible] అర్దిబేహాష్తునెలవి ౨౦ అర్దిబేహాష్తునుండియు [illegible] జారీయగును.

---

### రాకపోకలు

సర్వెంటుఆఫ్ఇండియా సొసైటి. పూనా మెంబర్లగు, శ్రీయుతులు వర్ధేశిఖరేగార్లు ౧౨ అక్టోబరునాడు నగరమునకువచ్చిరి. ఇచ్చటిపెద్దలతోకలిసి మాట్లాడుచున్నారు.

---

### [illegible]

మహారాజగంజులో నేటుప్లేగుకనిపించినది. ఒకచిలుకవ్యాధికగిలినది. గౌలిపురమువీధిలో ఒకడు వ్యాధిగ్రస్తుడై చనిపోయినాడు.

---

### సంధిఫుట్బాలు పోటీలు

ఇవి ౧౫ అక్టోబరునుండి వై. ఎం. సీ. యే.వారియాజమాన్యమున జరుపబడును.

---

### క్రొత్త ఫర్మాను

౭ అక్టోబరునాడు ప్రభువుగారొక ఫర్మాను జన్మోత్సవ సందర్భమున కింగకోఠిలో చేసిన ప్రసంగమును విశదీకరించును అనుగ్రహించినారు. ఇది అమూల్యగ్రము భాషాంతరీకరించదగియున్నది. ఇదిముందు తెలుపదగను.

---

# బాలికల ఉన్నత పాఠశాల.

విద్యార్థిని సంఘపక్షమున యథాప్రకారముగా పాఠశాలలో ఈ నెల పదునాలవ తేది మంగళవారము, మధ్యాహ్నము ౩ం కు గంటలకు సరస్వతీపూజ చేయనిశ్చయింపబడినది. కావు, విద్యార్థినిలును, వారి వారి బంధుమిత్రులును, తదితర సోదరీమణులెల్లరును సకాలమునకు విచ్చేయ ప్రార్థితలు.

కె. లక్ష్మీబాయి — అధ్యక్షురాలు.

డి. కమలావతి — కార్యదర్శిని.

౧౮-౧౦-౧౯౩౮

బాలికల ఉన్నతపాఠశాల,
సుల్తాన్బజార్, హైదరాబాద్ (దక్కన్)



---

# ఆంధ్రసోదరీ సమాజము

దసరా సమావేశము

సుల్తానుబజారు మార్కెటురోడ్డులోని శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమందిరమున ౧౪ వ అక్టోబరు ౧౯౩౮ సం॥ శుక్రవారము సాయంకాలము ౪ గంటలనుండి శ్రీమతి దిట్టకవి సుగుణావతీదేవిగారి యధ్యక్షతను ఉపన్యాసములును ప్రదర్శనమును జరుగును.

సోదరీమణులందరును దయచేయ ప్రార్థితలు.

ఇట్లువిన్నవించు
వడ్లకొండ వేంకటమ్మ,
నడింపల్లి సుందరమ్మ,
కార్యదర్శినులు
కోనా లక్ష్మీసీతమ్మ,
అధ్యక్షురాలు

# నైజాం రైల్వేపనివారల

## యూనియను సభ

### మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి కృతజ్ఞత

అక్టోబరు నెల ౧౦వ తేదీనాడు లాలాగుడా స్టేషనులో మ.ఘ.వ. నిజాంసంస్థానపు రైల్వేపనివారలందరు రజత జన్మదినోత్సవసందర్భమున మ.ఘ.వ. నిజాంప్రభువుగారికిని ప్రథమజన్మదినోత్సవసందర్భమున ప్రభువుగారి కుమారుడగు నవాబు ముకర్రంజాబహదరు గారికిని తమసంతోషమును విన్నవించుకొనుటకును అసఫ్ జాహివంశముయొక్క చిరాయువును సంపదను కోరుటకును సాయంకాలము ౪½ గంటలకు సమావేశమయ్యెను. నైజాంరైల్వేపనివాండ్ర యూనియను యొక్క అధ్యక్షుడగు శ్రీధరవామన్ నాయక్, బి.ఎ, బారట్లా గారు ఆసమావేశమునకు అధ్యక్షత వహించిరి.

అధ్యక్షుడును, తర్వాత సుబ్బారావు గారును యిచ్చిన ఉపన్యాసములందలి సారాంశమేమనగా ఇతరదేశములలో, అనగా యూరపు వగైరా పాశ్చాత్యదేశములలో వివిధవృత్తుల పనివాండ్ర సంఘములకు ప్రభుత్వ,రాజ అనిబద్ధమైనను అందువలన ప్రభువుగారి జన్మదినోత్సవము అనిన అక్కడి పనివాండ్రసంఘముల కెట్టి విలువయును భారతభూమి అటువంటిది గాదు ఇక్కడి జనులకు ప్రభుభక్తి యొక్క వి... ముఖ్యము గావిడి మ.ఘ.వ. నిజాం రాష్ట్రములోని విశేషము. కాబట్టి నిజాంరైల్వే పనివాండ్రసంఘము యొక్క దేశప్రభువగు మ.ఘ.వ. నిజాం గారిజన్మోత్సవమును జరుపుట ఆశ్చర్యము కాదు.

ఆసమావేశమందు గావింపబడిన తీర్మానములలో ముఖ్యాంశములివి.—

[౧] మ.ఘ.వ. నిజాంప్రభువుగారికి రజతజన్మదినోత్సవ సందర్భమున నిజాంరైల్వేపనివాండ్ర సంతోషమును తెలియచేయుచు ప్రభువుగారియొక్కయు, వారికుటుంబము యొక్కయు దీర్ఘాయుష్సంపదలకై భగవంతుని ప్రార్థించుట ఇట్లే ప్రభువుగారి కుమారుడగు ముకర్రంజాబహదరుగారియెడలను ఆమను మతల్లిదండ్రులయెడలను పనివాండ్రభక్తివిశ్వాసములు తెలుపబడినవి.

[౨] ఇండియాప్రభుత్వము వారు చక్రవర్తి గారిజన్మోత్సవమునాడు తమరైల్వేపనివాండ్రందరికిని జీతముతో సహా సెలవిచ్చుచున్నారు. మ.ఘ.వ. నిజాం ప్రభువుగారు తమజన్మోత్సవమునాడయినట్లే తమరైల్వేపనివాండ్రకును జీతముతోనే సెలవియ్యవలెనని ప్రార్థన.

ఈయంశముగల తీర్మానమును ప్రతిపాదించిన అబ్దుల్ ఖాదర్ గారు తీర్మానమునుగూర్చి వివరించుచు యిప్పుడు పనివాండ్రు ఆనాడు పనుల్కొ పాల్గొనుచుండ, తమజీతములను పోగొట్టుకొనవలసివచ్చుచున్నదని చెప్పిరి.

[౩] బ్రిటిషుయిండియాలో వివిధవృత్తులపనివాండ్రసంఘముల అభివృద్ధినుద్దేశించి చేయబడినశాసనములను మ.ఘ.వ. నిజాంప్రభుత్వము వారుకూడ ఈరాజ్యమందు శాసనములను చేయుదురుగాకయని ప్రార్థన. ట్రేడుయూనియను ఆక్టు, ట్రేడుడిస్ప్యూట్సు ఆక్టు, వర్కుమెన్సుకాంపెన్సేషన్ ఆక్టు అనునిటువంటిశాసనములు లేనందువల్ల నిజాంరాష్ట్రములో నాందేడు ఉస్మానాహా మిల్లులలోను, హైద్రాబాదులో ఉస్మానియాయూనివర్సిటీబిల్డింగ్సు నిర్మాణపనులలోను పనివారలు అనేక కష్టములననుభవించుచున్నారనియు, శాసనములు చేసినతర్వాతనూ దిలశాసనములుపనివాండ్రక్షేమమునకై అమలుపరుచబడుచున్న వాటివాయం ప్రభుత్వమువారు ఎప్పుడును కనిపెట్టియుండవలెననియు — ఆతీర్మానమును బలపరచుచు పి.సుబ్బారావుగారు చెప్పిరి.

[౪] అధ్యక్షునితీర్మానము ఆమోదింపబడెను. దీనిచేమూడు నాలుగుతీర్మానములను మ.ఘ.వ. నిజాం ప్రభుత్వము వారికిని, రెండవతీర్మానమును నిజాం రైల్వేపాలకులకును పంపుటకు యూనియనుయొక్క జనరలుకార్యదర్శికి అధికారమీయబడెను.

## దసరా ఉత్సవమునకు అనుమతి నిరాకరించుట

## పాయెగా తహసీల్దారుని అనుమానము

హల్లిఖేడు పాయెగా తాలూకాస్థానము. ఆగ్రామము నైతులు దసరానిమిత్తంబున ప్రదర్శనము ... ఆజ్ఞకొరకు తహసీల్దారువద్ద అర్జీయివ్వగా నిరాకరించిరి.

[వైదికాదర్శమండి]

## దాసుగారి హరికథ

### కొత్తకోయిగుడా

అక్టోబర్ ౧౦ తేది శనివారమునాడు రాత్రి జి. వి. నాయుడు విటర్నరి డాక్టరుగారి గృహమందు శ్రీమద్బ్రహ్మానందదాసుగారు శ్రీరామపట్టాభిషేకము హరికథ కాలక్షేపము జరిపినారు. ఆసమయమున మ.ఘ.వ. నిజాం గారి ... సర్కారు సుందరరాజులు నాయుడుగారును, అనుమకొండ సత్యనారాయణగారును ... భక్తులు విచ్చేసినారు. సీతారామపట్టాభిషేకము ఆముష్మికము శ్రీసుందరరాజు నాయుడుగారికి అంకితముగా నిచ్చినట్లు తెలిపి అందరికి ఆనందమగునట్లు కథచెప్పినారు. యజమానిగారు వెంకటేశ్వర్లు పుత్రోత్సవసందర్భమందు నిజాం మనుమని గారి జన్మదినోత్సవమును పాలించుచు అన్నదానము సల్పినారు. వీరి ప్రభుభక్తియున్ను, దైవభక్తియున్ను పరోపకారబుద్ధియు శ్లాఘనీయము.

## పూనా మున్నూరునాయకుని సన్మానము

[విలేఖరి]

పూనానగరనివాసులును, మున్నూరుసంఘనాయకులు నగు, శ్రీయుత లక్ష్మణరావు సత్తూరుగారు ౧౭—౧౦—౩౭ర తేదిన హైద్రాబాదునకు విచ్చేసియుండిరి వీరు గొప్ప త్యాగశీలురు వీరు పూనానగరమున టెలిఫోనుశాఖలో ౨౦౦ రూపాయల యుద్యోగమును గలిగి వీరు సంఘకార్యమునకై ౫౦ రూపాయలుమాత్రమే వ్యయపరచి మిగతదంతయు అది హైందవులు మరియు ఆంధ్రులసహాయమునకై వ్యయపరచుచుండెదరట మొన్న రెడ్డివసతిగృహమందు ఉపన్యాససందర్భమున చెప్పబడిన ప్రశంసావాక్యములవలన ఈ విషయము బహిర్గతమైనది. మున్నూరుకాపు సంఘము వారికి ఇది గర్వపడవలసిన అంశము గాదా ?

౨౦౦ సంవత్సరములకుపూర్వము వీరినివాసము జిల్లానిజామాబాదు ... తాలూకాలోని ... గ్రామమునట. వీరి పితామహులు ... గా యుండిరట వీరి తాతలకుముందు బొంబాయి రాజధానికి వలసపోయిరని తెలియుచున్నది ఇంతవరకు మాతృభాషను విస్మరించియున్న బాలికలకును పాఠశాలలయందు బాలికలకు హితోపదేశము చేయుచు వీరు మాతృభాషయందు బహు చక్కని ఉపన్యాసములతో నుపన్యసించిరి. ఆరోజు నాలుగుగంటలకు శ్రీయుత తుంగా రామన్నగారి గృహమున పుత్రోత్సవములకు తుంగాస్వామి, సత్తయ్య, సాంబయ్య గార్లు ఆతిథ్యమంగీకరించి ఉపాహారవిందు నొసంగిరి. ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుత మాడపాటి హనుమంతరావు గారుకూడ దయచేసిరి.

రెండవ రోజున గోలిగూడెమువందు గొల్ల వెంకయ్యగారి గృహమందుకూడ ఉపహారవిందు జరుపబడెను. అందులో కొందరు కోటజిల్లసంఘనాయకులును, మున్నూరు సంఘసభ్యులును పాల్గొనిరి తరువాత సికింద్రాబాదునందు కాపుసంఘనాయకులగు అమరపు రాజయ్య, అన్నమురత్నయ్య బొమ్మాల అంతయ్యగార్లు విందులో పాల్గొనిరి. ఆదిహిందు నాయకులగు శ్రీయుత వెంకటరావు కంట్రాక్టరుగారి గృహమందు భోజనాది సన్మానముజరిగినది. హైద్రాబాదు ఆదిహిందూనాయకులగు శ్రీయుత పల్లేశరావు, శ్రీయుత అరిగె రామస్వామి గార్లుకూడ ఈ విందునకు పాల్గొనిరి. తదనంతరము శ్రీయుత మున్నూరుకులభూషణులగు శ్రీయుత శ్రీపతి రంగయ్యగారి గృహమున జరిగిన మున్నూరు సంఘసభ్యులతో సహపంక్తి భోజన గౌరవము లభ్యమయ్యె. గృహయజమానులుగూడ పాల్గొని మార్గదర్శకులైరి తరువాత గొల్లకిడ్కియందు శ్రీయుత కేసరి సత్తయ్యగారి గృహమందు. మరియు గుమ్మళ్ల నారాయణస్వామి గార్ల భవనమందు విందులు జరిగినవి ఆంధ్ర్యమున కాపులలో ప్రఖ్యాతిజెందిన మిట్టా లక్ష్మీనర్సయ్య వకీలు హైకోర్టు గారి ఆతిథ్యసన్మానము జరిగినది. వీరు యిచ్చటి ముఖ్యనాయకులతో కొంతసేపటిదాక ముచ్చట్లు వివాహసంబంధమైన విషయములను చర్చించుచు,దర్జీ సద్మశాలి, ముతరాచి సంఘము వారితోగూడ సహపంక్తి భోజనము జరుపుట కాక్షేపణ యుండదని స్వాభిప్రాయమును ప్రకటించిరి ఆరితీరు రెండుమూడుమాసములకు తరువాత ఉపకారవేతనము బొంది హైద్రాబాదునకు వచ్చెదరనియు, ఈ ప్రాంతమున జిల్లాలలోగూడ ప్రచారముసల్పి గొప్పమహాసభ యేర్పాటుచేయ నిశ్చయించిరనియు తెలియుచున్నది. ౨౦—౧౦—౩౭ర రోజున హైద్రాబాదు విడుపసమయమున నాంపల్లి స్టేషనులో శ్రీయుత తుంగా సాంబయ్యగారు వెంకటచలము హైకోర్టువకీలుగారు మిట్టా లక్ష్మీనర్సయ్యగారు బొజ్జ నరసింలుగారు హకీము శంకరగంగయ్యగారు మున్నగుప్రముఖులు దయచేసియుండిరి తుంగ సాంబయ్యగారు సత్తూరు గారికి పుష్పహార సన్మానము గావించిరి, రైలు బండి సరిగా సమయమున నాంపల్లి స్టేషను వదలినది.

## అల్పాహారవిందు

౯ అజారు సాయంత్రము ౫ గంటలవేళ శ్రీయుత రామాచార హైకోర్టువకీలు గారు శ్రీయుత విజయరాఘవరావు బారిష్టరు. మహా అల్పాలీఖాన్ వా॥ బారిష్టరు, వీరిద్దరు శాసననిర్మాణసభకు సభాపతులుగా ఎన్నుకొనబడినందులకు సంతోషసూచకముగా వకీళ్లను జడ్జీలను విందొసగిరి. చాలమంది గొప్పవారువచ్చిరి

## పాఠకులకు

ఈసారి విజయదశమి వలన పత్రిక ప్రకటింపబడదు.

వ్యవస్థాపకుడు.

---

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సంవత్సర ఆశ్వయుజ శు ౭

సోమవారము

## రైతులపై పన్నుల భారము

భువనగిరి రైతులు కొందరు ఈమధ్య నగరమునకు వచ్చి, టోలుటాక్సు భారమునందు హెచ్చింపు జరుగుటచే తమస్థితి దుస్సహముగ నున్నదని మొఱపెట్టుకొనినారు. ఇదివఱకు బండికి రెండణాలవంతున నుండు పన్ను యిపుడు దానికి రెండింతలు చేయుటకు ఆజ్ఞ యైనదట. అయినను దీనాలాపములచే అధికారుల మనస్సు కరగి పూర్వపు పన్ను రేటుకే ఆజ్ఞయైనదట.

జనగామ రైతులుకూడ ఇట్టి కష్టమునకే గుఱిచేయబడినట్లు తెలియుచున్నది. అక్కడి నుండియు మాకు మొఱలు చేరుచున్నవి.

ఈ పన్నును హెచ్చించుటలో ఉద్దేశ్యమేమి? ఇదివరకే టోలు పన్ను వసూలు చేయబడుచున్నంతవరకు రోడ్లను ఉపయోగించువారికి తగినంత సౌకర్యములు కల్పింపబడియుండలేదు. తుదకు బండ్లుతోలుకొనివచ్చినవారు తమ [illegible]

౫ గురు సభ్యులుగల కమిటీయొకటి ఆ దేవాలయ కార్యవిచారణకై ప్రభుత్వమువారిచే యేర్పాటు చేయబడినది. స్థలాంతరమున కమిటీసభ్యులందరి పేర్లను తెలిపియున్నాము. దేవాలయ విషయము ఎప్పుడో ఈకమిటీపరము చేయవలసియుండెను. కాని చిరకాలము అధికారమును అనుభవించినవారు సులభముగా వదలిపెట్టజాలరుగదా! ప్రభుత్వమువారు హనుమంతరావుగారికి తగినంతయవకాశ మిచ్చిరనియే నమ్మవచ్చును. అయినను వారు సమాధాన పరుచలేకపోయిరని ప్రధానమంత్రి మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరుగారుకూడ తలచుచున్నారు. కమిటీసభ్యుల పేర్లలో కొందరు సుప్రసిద్ధ హిందూమతాభిమానుల పేర్లను చూడవలసియుంటిమి. ఎట్లైనను, ఒకసారి విశ్వాసులకు గుఱియైనవారినుండి దేవాలయపాలనను తొలగించి కాపాడినందుకు ప్రభుత్వమువారిని అభినందించవలెను.

---

## పురపాలకసంఘపు యెన్నికల తేది

మా సనిజామత్ బల్దియానుండి ౯ అబాను తారీఖుగల ఈక్రింది ప్రకటన చేరినది.

సభాంతర కమేటీ అభ్యర్థు (ఉమీదువారలు) ౯ అబాను సన్ ౧౩౪౪ ఫసలీవరకు శాఖం బల్దియాలో తమతమ పేర్లు రిజిష్టరు చేయించుకొనవలెను. దానిఫలము [నతీజ] ౧౨ అబాను సన్ వారీల్ నాడు పురపాలక సంఘాధ్యక్షునిచే ప్రకటింపబడును. ఆయా అభ్యర్థుల యెన్నికలవోట్లు ౧౬ అబాను సన్ వారీల్ ఆదివారమునాడు ఉదయము ౯ గంటలనుండి సాయంకాలము ౭ గంటలవరకు ఈదిగువ ఉదహరించిన స్థలములందు గైకొనబడును.

౧. హల్కా [అలీఫ్] లింగంపల్లి బాగు ఇలాకే పాయెగా కీ నవాబు సరబుల్ద్ జంగు బహద్దర సాలా లింగంపల్లి

౨ హల్కా [బె] నిజాం కాలేజి యెదుట ఫతేమైదాన్

౩ హల్కా [జీం] కీ. నవాబు మాలే ఖాన్ సాహెబ్ దేవిడి బేగంబజారు.

[illegible]

## ప్రయాణము ఆగిపోవుట

యువరాజాగారు నిజామాబాదు వెళ్లుట ప్రస్తుతము ఆగిపోయినది.

## మూన్ డ్రిల్లు

౯ ఆజూరునాడు సాయంత్రము ౮౹౹ గంటలవేళ ఫతేమైదానములో ఇంటర్ స్కూలు మూన్ డ్రిల్లు ప్రదర్శనము జరిగినది. ప్రధానమంత్రిగారు బహుమానములు పంచిపెట్టిరి. మొదటి బహుమానము ఉర్దూశరీఫ్ మదరసాకును. రెండవది చాంపల్లి హైస్కూలుకును దొరికెను. ఈసందర్భమున నాజిం సాహెబ్ తాలీమాతుగారు ప్రధాన మంత్రిగారిని కీర్తించిరి.

## సివిల్ సర్వీస్ సంఘము

౭ ఆజూరునాడు సంఘవార్షికోత్సవ సమారంభము జరిగినది. జిల్లాలలోనుండి చాలమంది సివిలియనులు పాల్గొనిరి

## తిరిగివచ్చుట

టాస్కరుగారు (పొల్టికల్ శాఖ కార్యదర్శి) గుల్బర్గా దౌరానుండి తిరిగివచ్చిరి.

## వితంతూద్వాహ శాసనము

౫ యేండ్లనుండి శాసన నిర్మాణసభయొక్క ఆలోచనయందుండిన ఈశాసనము ౯ ఆజూరునాటిసభలో బహుజనాభిప్రాయముతో అంగీకరింపబడినది

## ఖాజాహసన్ నిజామి

విఖ్యాతులగు ఏ మహమ్మదీయ మతగురువు ౫ మంగళవారమునాడు నగరమువచ్చిరి.

## డాక్టర్ అన్సారి

సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడగు డాక్టరు అన్సారీగారు హైదరాబాదునకువచ్చి, యిచ్చట మూడుదినములుండి వర్ధాకు వెళ్లిరి

---

# సంస్కరణ ప్రకటన తర్వాత చక్రవర్తి జూబిలీచర్చ

## కలకత్తా కార్పొరేషనులో ఒకసభ్యుని సూచన

కలకత్తా, అక్టోబరు ౧౧:—

చక్రవర్తిగారి రజతోత్సవము ఇంగ్లండులో జరుగునాడిచ్చటకూడ జరుపవలెనని కలకత్తా కార్పొరేషనువారు నిర్ణయించిరి

ఇందులకగు ఖర్చు అంచనావేయుటకును ఇతరఏర్పాట్లు చేయుటకును ఒక కమిటీని నియమించిరి

ఒకసభ్యుడు నూతన సంస్కరణములు, నిర్ణయముగా తెలుపబడువరకు తీర్మానము వాయిదా యుంచవలెననిరి

సంస్కరణములనుబట్టి చక్రవర్తిగారియెడ వైఖరినిర్ణయించుట న్యాయము గాదనియు చక్రవర్తిగారు రాజకీయములకు చెందనివారనియు జె. [illegible] మిత్రాగారనిరి.

## మైసూరులో సిల్కుపరిశ్రమ అభివృద్ధి

కొందరు ప్రసిద్ధులగు మైసూరు వ్యాపారస్థులు దివానుగారివద్దకుపోయి పట్టుపరిశ్రమయొక్క అభివృద్ధికై సహాయము కోరిరి దివానుగారు సహాయము చేసెదమని మాటయిచ్చిరి ఇందుకై వ్యాపార పరిశ్రమశాఖవారికి మఱికొంతద్రవ్యమును ప్రభుత్వమువారొసంగెదరు

# వర్ణాశ్రమ ధర్మములు

## గాంధిమహాత్ముని అభిప్రాయము

ఈవలెన్న మీరు హరిజనపత్రికలో వర్ణాశ్రమధర్మమును గూర్చి ప్రకటించినవ్యాసము పురుషులకుమాత్రమే వర్తించును స్త్రీలమాటయేమి వారివర్ణములను నిర్ణయించు పెటులు? తండ్రి వర్ణమునుబట్టి వర్ణమేర్పడునా? లేక వివాహమైనపిమ్మట భర్త వర్ణమునుబట్టి భార్యవర్ణమేర్పడునా? ,, స్త్రీలకెన్నడును స్వాతంత్ర్యముండగూడదు. వివాహముకాకమునుపు తలిదండ్రుల యాజ్ఞలను వివాహమైనపిమ్మట భర్తలయాజ్ఞను భర్తమృతినొందినపిమ్మట పుత్రుల యాజ్ఞలను స్త్రీ బద్ధురాలై యుండవలెను'' అని మనువువిధించెను. ఇట్టి అన్యాయమగు నిర్ణయమునుగూడ మీరు సమర్థించెదరా? ఇపుడు స్త్రీలు పురుషులతో పాటు స్పష్టముగా సమానహక్కులను కోరుచున్నారు. కావున భర్త వర్తకవ్యాపారమును చేయుచుండగా భార్య పాఠశాలలో ఉపాధ్యాయినిపనిచేయుచుండును; అట్టిస్త్రీలు యేవర్ణమునకును చేరెదరు? ఒకవేళ తన తాతతండ్రు లవలంబించినవృత్తినే అవలంబించును. ఆతని భార్య తన తాతతండ్రులవృత్తి నవలంబించును. వివాహమైనపిమ్మటగూడ ఎవరివృత్తి వారు నెరవేర్చుచుందురు. వారికిపుట్టినబిడ్డలేవర్ణమునకు చేరెదరు? అబిడ్డలుతమకుతోచినవృత్తిని అవలంబించవచ్చును దానినిబట్టి వారివర్ణమేర్పడునని మీయభిప్రాయమా? అటులైనచో వంశపారంపర్యముగా వచ్చెడువర్ణముమాటయేమి?'' అని వాకుచాల మారని యును యొకమిత్రుడు వ్రాసెను.

ప్రస్తుత పరిస్థితులనుబట్టిచూచినచో యీప్రశ్న అసంగతమనియే నేనుతలచుచున్నాను. ఇపుడు వర్ణసంకర మేర్పడినది. ఇపుడు వర్ణాశ్రమధర్మ మంతరించినది. ఇపుడు నాలుగువర్ణములను నామమాత్రముగా నేయున్నవి ఇపుడు స్త్రీపురుషు లందరునుగూడ శూద్రులే శూద్రవర్ణముతప్ప మరేవర్ణమునులేదు పరియాయవర్ణవిభక్త యేర్పడినచో ఒకస్త్రీకి వివాహముకాకపూర్వము ఆమె తన తండ్రివర్ణమునకే చేరును వేరువేరువర్ణముల స్త్రీపురుషులకు వివాహములు జరుపుట నిక్కలిఅను దు కావున వివాహమైన పిమ్మటగూడ స్త్రీవర్ణము మారదు కర్తతోను వర్ణమువాడైనచో వివాహానంతరము స్త్రీగూడ భర్తవర్ణమేలగును అన్నివర్ణములవారును సమానులేగాని గానిలో హెచ్చుతక్కువ లుండవు గృహకృత్య నిర్వహణమును శిశుపోషణమును భార్యకు ముఖ్యధర్మములు కావున స్త్రీలు ధనార్జన చేయ నవసరములేదు పురుషుడు ధనార్జనమునుచేయుచు నెను స్త్రీలు కుటుంబకార్యములను కొనసాగించుచుండవలెను. ఈరీతిగా భార్యాభర్తలు పరస్పర సహాకారులుగా నుండవలెను.

అట్టిస్థితిలో స్త్రీలహక్కులను భంగపరచుట వారి స్వాతంత్ర్యము రద్దుపరచుట యున్నగునని కలుగవు ,,స్త్రీలకు స్వాతంత్ర్యముండగూడదు.'' అను మనుస్మృతిలోని వాక్యము అనుల్లంఘనీయమని నేను తలపను ఆకాలమున స్త్రీకిట్టి స్వాతంత్ర్యము లేకుండెనని దీనినిబట్టి యూహింప వీలగుచున్నది. ప్రాచీనగ్రంథములలో స్త్రీలనుగూర్చి అర్ధాంగి సహధర్మచారిణిఅను పదములను ప్రయోగించిరి భార్యభర్తలు ...అని పిలుచుచుండెను ఇవినిచ్చుచుసంబోధనలుకావు అటుతరువాత స్త్రీలకు చాల హీనస్థితికి పాలుచేసిరి. గాని దానికిని వర్ణమునకును యెట్టిసంబంధమునులేదు వర్ణమునుబట్టి యెక్కువ గౌరవ మెవరికిని కలుగలేదు వర్ణమునుబట్టి కర్తవ్యము మాత్రమే యేర్పడును అకర్తవ్యమును యెవ్వరును తొలగింపజాలరు ఒకస్త్రీతన కర్తవ్యమును తెలిసికొని దానిని సరిగా నెరవేర్చినచో ఆమె కధికముగు గౌరవము కలుగును ఆమె గృహమునకు రాణిగాని దాసికాదు ఈసిద్ధాంతము నంగీకరించిన స్త్రీపురుషుల వర్ణనిర్ణయమును గూర్చిన ప్రశ్న కలుగ నేరదు'' అని మహాత్ముడు వ్రాసినలేఖ హరిజనబంధు పత్రికలో ప్రకటింపబడెను

(ఆంధ్రపత్రికనుండి)

---

### ఆంధ్ర కాంగ్రెసు సోషలిష్టుపక్షము

ఏలూరు అక్టోబరు ౧౫ —

,,సోషలిష్టులు కాంగ్రెసులోఅభిప్రాయభేదములను ... కొఱకు ... పనిచేయుచున్నారు ... అని ఆంధ్రకాంగ్రెసు సోషలిష్టుపార్టీ ... కార్యదర్శి ... ఏలూరునుండి తంతివార్తనంపిరి.

---

### వెండిధర పెరుగుటకు కారణము

లండన్ అక్టోబరు ౧౨:—

హిందూదేశమునుండియు చీనాదేశమునుండియు గిరాకీ కలుగుటచే వెండిధరకొంచెము హెచ్చినను అమెరికావారు విశేషముగా వెండినిఖరీదుచేయుటచే ధరపెరిగినదని ఫైనాన్షియల్ న్యూసుపత్రిక అభిప్రాయపడుచున్నది. సరిగుయింగ్లీషు ... లోనుండినచో అమెరికావారుయింకను వెండిఖరీదుచేయు చున్నవనిపత్రిక అభిప్రాయపడుచున్నది. ఇందుచేతనే సరిగు తగ్గినకొలది వెండిధర కొలదిదినములనుండి పెరుగుచున్నదని పత్రిక సూచించుచున్నది.

---

### ఢిల్లీ చాకళ్ల సమ్మె

ఢిల్లీ, అక్టోబరు ౮ —

ఢిల్లీలోని చాకళ్లు యమునానదిమీది వంతెనయందు ప్రక్కనున్న స్నానఘట్టములదగ్గర గుడ్డలుతుకుటకు వారికిమీద దెబ్బలు చేయరాదనుటయేగాక, అట్లు చేసినవారిని అధికారులు ప్రాసిక్యూషను చేసిరి అదివారికి చాలకష్టముగ నున్నందుచేత చాకళ్లందరును తమకష్టములను అధికారులతో మొరపెట్టుకొనిరి వారమురోజుల నోటీసునకుగూడ ప్రత్యుత్తరము లేనందుచేత వారుసమ్మెకట్టిరి.

---

### సికింద్రాబాదు జిల్లామున్సిఫీ కోర్టులో

యస్. సి. సూట్ నెం. ౮౦౭/3౮

జిందం యెల్లయ్య, భార్య రాజమ్మ, సాకిన్ కమిసరీ, సికింద్రాబాదు } వాది

యేప్పలపల్లి వెంకటేశం, తండ్రి నరసిమ్ములు, సాకిన్ ఇబ్రహీం నగర్, తాలూకా సిద్దిపేట } ప్రతివాది

ఇందు మూలమున ప్రతివాదికి తెలియజేయుట యేమనగా, వాదిచే ప్రతివాదిపై తేబడిన పైదావా విచారణ తారీఖు ౨౮—౧౦—3౮ నాడు ముఖర్రరు అయియున్నది. ఆనాడు ప్రతివాది కోర్టుకు హాజరుకానిచో యక్సుపార్టీ కార్రవాయి చేయబడును.

సికింద్రాబాదు [దక్కన్] ౧౪ అక్టోబరు ౧౯3౮ } ఏ.ఏ. యస్. కురేషి, బి ఏ., బి. యల్. వాది ప్లీడరు

---

### సీమోల్లంఘనము

ఇందుమూలమున సమస్త ఆంధ్రజనులకు తెలియపరుచుట యేమనగా ఆశ్వీజ శు౹ ౧౦ బుధవారం [౧౨ అజూరు సన్ ౧౩౪౭ ఫస్లీ] సాయంత్రము 3 గంటలకు లాల్ దర్వాజలోపల బ్రహ్మశ్రీ పిచ్చయ్యశాస్త్రిగారి దేవాలయములో గోపామహాల్ సీతారామాంజనేయ భక్తసమాజమువారి సర్కసుప్రదర్శనమున్ను, లాల్ దర్వాజ కన్యాపాఠశాల బాలికలచే వివిధాయుధ ప్రదర్శనము, తదుపరి శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు మున్నగునాయకుల ధర్మోపదేశములు, తదుపరి సీమోల్లంఘనము గౌలిపురంలో రామచంద్రరావు దేవాలయమువరకు జరుపబడును. స్త్రీలకు ప్రత్యేకస్థలము ఏర్పాటు చేయబడును. నాసతాము తమమిత్రులతోసహా పైవేడుకలదర్శించి అందరిని ఆనందింపజేయుదురని ప్రార్థన.

ఇట్లు
ఆంధ్రసంఘపక్షమున
బ్ర. శ్రీ. పిచ్చయ్యశాస్త్రిగారి
నాగభూషణశాస్త్రి,
లాల్ దర్వాజ లోపల

---

# "ఇండియాలో మలేరియావలన లక్షలకొలది జనులు మరణించుచున్నారు"—

౨౮ జూలై ౧౯౩౮ నాటి "ఫ్రీప్రెస్సు జర్నలు పత్రిక"

## ప్రసిద్ధ నాయకులును, డాక్టర్లును ఏమి చెప్పుచున్నారో చూడుడు:—

బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీ
(వైద్యశాఖ)
మోతిహారి
తారీఖు ౧౭ సెప్టంబరు ౧౯౩౪
మెసర్సు. ఏ అమీన్ అండుకో,
౧౧౪, ఫ్రీరరోడ్డు, కొర్నాకు బందరు,
బొంబాయి నెం 3 కు

అయ్యా,
బీహారుసెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు తమరుకొన్ని అంటిమలేరియా గుళికల సాకును పంపినారు
వీటినినేను ఉచితముగా నా సహాయకులకు పంచిపెట్టుటయేగాక, మలేరియా చికిత్సలకై స్వయముగా కూడ ఉపయోగించి చూచినాను.
ఆగుళికలు అనేకులవిషయమున, తీవ్రమైన రక్తపు జ్వరములోను, అంతర్గతజ్వరములోను మూడురోజులలోనే జ్వరవృద్ధిని నిలిపివేసినవని మీకునేను సంతోషముతో తెలుపుచున్నాను దీర్ఘకాలమునుండి వేధించుచున్న మలేరియా జ్వరములుకూడ తగ్గుముఖము పట్టినవి.
ఈగుళికలు నాకు సంపూర్ణతృప్తి కలిగించినవి.

టప్పాసదర్ గిరి
లక్నో, ౨౯-౮-౩౪
మేనేజరుగారికి
మెసర్సు అమీన్ అండు కో,
బొంబాయి 3
అయ్యా,
నేను తమ అంటిమలేరియా గుళికలనుమ లేరియాకును, అప్పుడప్పుడువచ్చు యితరజ్వరములకును ఉపయోగించినాను దానివలన రోగము తొందరగా పోయినది.
ఇది తప్పక గొప్పజయము పొందగలదని నా నమ్మకము,
మీ విశ్వాసపాత్రుడు
దస్తఖతు/— యం. డి., etc.

అయ్యా,
అనేక సందర్భములలో నేను తమ మీనుగారి అంటిమలేరియా గుళికలను ఉపయోగించితినని చెప్పుటకు సంతోషించుచున్నాను మలేరియా విషయమునను, పిరెక్సియాకు సంబంధించిన యితరకేసులలోను అతిచాల తృప్తికరముగా పనిచేసినవని నేనుదృఢముగా చెప్పగలను, క్వినైను చెడు ఫలితములు కలిగినచోట యివి ఉపయోగకరముగ నుండెననికూడ నేను కనుగొంటిని
మీ విశ్వాస పాత్రుడు
దస్తఖతు/—
బి. యస్‌సి., యం. బి. బి. యస్

ముజఫర్పూరు
౧౯-౭-౧౯౩౪.
ఏ. అమీను కంపెనీవారికి
౧౪౪, ఫ్రీయరోడ్డు,
బొంబాయి
బీహారు సెంట్రలు రిలీఫుకమిటీయొక్క వైద్యశాఖకు మీరుపంపిన అంటిమలేరియా గుళికలవలన మంచిగుణము కనిపించినది. కొన్ని విషయములలో ఈగోలీలు క్వినైనుకంటె మంచివని అనేక జిల్లాలనుండి చాలమంది తెలిపినారు మా ప్రాంతములలో ఈగుళికలను విశేషముగా అడుగుచున్నారు గాన, దయయుంచి మరికొన్నింటిని పంపగలరు,
తమ.......... ..... ..........., ........
వైద్యసహాయ, ఆరోగ్య రక్షణశాఖ
బీహారు సెంట్రలు రిలీఫు కమిటీ

మణిలాల్ వి కొఠారి
జోరావర్నగర్
కథియవార్. ౬-౯-౩౪
మెసర్సుఅమీన్ అండుకో, బొంబాయిగారికి
అయ్యా,
కొంతకాలముక్రింద నాస్నేహితుడొకడు నాకు తమ అంటిమలేరియా గుళికలను దరిద్రులకు ఉపయోగించుటకొరకై పంపియుండెను ఆగుళికలు అద్భుతమైన గుణమునిచ్చినవి. ఇప్పటివరకు అవి క్రమముగ ఉపయోగింపబడినవి
మీ విశ్వాసపాత్రుడు
దస్తఖతు / —మణిలాలు వి కొఠారి.

పాలీక్లినిక్సు, ౨౩-౭-౩౪
ఏ అమీన్ అండుకోవారికి,
బొంబాయి
అయ్యా,
నేను ముజఫర్పూరులో బీహారు సెంట్రలు రిలీఫు కమిటీపక్షమున వైద్యాధికారిగా పనిచేయుచుండినపుడు నేను మీఅంటి మలేరియాగుళికలను పయోగించి చూచితిని వాటివలన మంచిగుణము కనపడెను
మలేరియావలన బాధపడుచున్నవారు దీనిని వాడ కవసరమైనను నేనతనికి ఈమందును ఉపయోగించుటకు గట్టిగా సిఫారసుచేయుగలను
తమ,
దస్తఖతు/
యం. బి. బి. యస్.

అబుహైనుల్లా, మోంటుంగ
రాజపుటానా, ౩౧-౭-౩౪
అయ్యా,
మీ అంటి మలేరియా గుళికలు అద్భుతములు.
మీ విశ్వాసపాత్రుడను
దస్తఖతు/-- (మిసర్సు) జి. ఎచ్ హాప్కింగు

బొంబాయి, ౨౫-౭-౧౯౩౪
మెసర్సు ఏ అమీన్ అండుకో,
కొర్నాకు బందరు,
అయ్యా
నామిత్రుడొకడు శిఫారసుచేయగా, నేనును నాకుటుంబమువారును తమఅంటిమలేరియా గుళికలను ఉపయోగించుచున్నాము. ఏవిధముచూచినను, ఆగుళికలు గుణము నిచ్చుటలో క్వినైను మించినవనిచెప్పుటకు నాకు అధికసంతోషమగుచున్నది. వీటివలన క్వినైనుపుచ్చుకొన్నతర్వాత కలుగు దుర్గుణములు కలుగకపోవుటయేగాక, అవిశరీరతత్వమును ఒకక్రమపద్ధతికితెచ్చును కాబట్టి నేను వీటిని నిస్సందేహముగ అందరికిని శిఫారసు చేయగలను.
నేనుచెప్పగా ఈగుళికలపార్సెలు, ఒకటి పెద్దది బీహార సెంట్రలు రిలీఫుకమిటీవారికి పంపబడెను రిలీఫు కేంద్రములను నిర్వహించుచున్న సభ్యులు మలేరియాను పోగొట్టుటలోను రాకుండచేయుటలోను ఈగుళికల గుణము నుగూర్చి అధికముగా ప్రశంసించినారు క్వినైనుకుబదులు ఈ గుళికలను ఉపయోగించవచ్చునని నేను నిర్భయముగా శిఫారసుచేయుగలను.
మీకు సర్వవిధముల జయమును కాంక్షించుచున్నాను.
మీవిశ్వాసపాత్రుడు
దస్తఖత్/—జివాభాయ్ పి జోషి
భారతజాతీయ కాంగ్రెసుమహాసభయొక్క ౪౭ వ సమావేశపు ఆహ్వానసంఘ ఉపాధ్యక్షుడు

## అప్పుడప్పుడు వచ్చు జ్వరమును ఆపుటకు

స్త్రీలకు, పురుషులను, శిశువులకును అది

# నిజముగ ఒక వరప్రసాదము

అని మేము చెప్పుచున్నాము.

ఏలనగా

పనిచేయుటలో అమీనుగారి అంటిమలేరియా గుళికలు క్వినైనుకంటెకూడ తప్పక గుణమిచ్చును జ్వరమును తగ్గించుటలో ముఖ్యముగా అన్నివిధముల మలేరియా జ్వరములను పోగొట్టుటలో అతిచాల తృప్తికరముగ పనిచేసినవి.

ఈ స్పెసిఫికుమందులో గులాంచా, చిరెటా, నీమ్, ఛాక్పీర్, కొర్దామెమిసెమినా, సింకోనారబ్, కార్బ—మొదలగు నిరుపద్రవకరములైన ఓషధులు చేర్చియుండుటచే స్త్రీ, పురుషులును, శిశువులును దానిని నిర్భయముగా ఉపయోగించవచ్చును. యిచ్చుటవలన చెడుపులుగలుగునను భయముగల సందర్భములలో దానిని తప్పక ఉపయోగించవచ్చును.

ఈగుళికలలో అర్సెనిక్, స్ట్రిక్నైను, అఫోనైటు మొదలైనవేవియు చేరలేదు. వెల ౧౦౦ గోలీల సీసాఒకటింటికి హాలీ రూ.౧-౪-౦లు (ప్యాకింగు ఛార్జీలు, టప్పాఛార్జీలు వేరే)

మీఆర్డరు రాగానే, ఒకబుడ్డినికూడ మీయింటికి పంపగలము.

ఒకడజను అంతకంటె పైబడిన సంఖ్యగల సీసాలకు ఆర్డరిచ్చుచో ప్యాకింగు, టప్పా ఛార్జీలు మేమేభరింతుము.

నోటు — డాక్టరుకు, మిల్లులకు, ఫ్యాక్టరీలకు, ఆసుపత్రులకు, ధర్మసంస్థలకు కోరినచో ఉచితముగా నమూనాలు పంపబడును

## సంకోచము వలదు. అమీనుగారి అంటి మలేరియా గుళికలకై మీ ఆర్డరును

అమీను అండకో., ఆమోను పోషకములను తయారు చేయువారు, ఆయుర్వేద కెమిస్టులు. బొంబాయి
కే.టి.నాం "అమీనో"

౧౧౪ ఫ్రియరోడ్డు, కొర్నాకు బందరు, బొంబాయి 3. వారికి పంపుడు

టెలిఫోన్ నెం. ౨౦౩౧౧ / ౪౨౩౪౯

బ్రాంచి:— హమీద్ అహమ్మద్, యక్సెల్సియర్ బిల్డింగు, హైద్రాబాదు, (దక్కను

## మైసూరు ప్రదర్శనశాల

ప్రతిసంవత్సరము మైసూరు నగరమున అక్టోబరునెల మొదలు జరుగు దసరా ప్రదర్శనము జరుపబడుచున్నది. అందు మైసూరు రాజ్యమున సిద్ధమగుచున్న వస్తువులన్నిటిని చూపుటకై తక్కువ ఏర్పాటులు చేసియున్నారు. అందుండి కొన్నిటిని మాత్రము క్రింద వివరించుచున్నాము.

[౧] ఖనిజములు: ఇనుము, బంగారము, ఏ ప్రదేశమునుండి త్రవ్వబడుచున్నవి.

[౨] రాళ్లు: మైసూరు సంస్థానమందు ఇరువది విధములైన రాళ్లు దొరుకుచున్నవి. అందువలన రాయి, పచ్చరాయి, ఎర్రరాయి పాలరాళ్లను తీసికొనిపోవుటకు తక్కువ ఖర్చుతో కూడ మాత్రమే [illegible]

[౩] వృక్షజాతులు: బహుళముగ వృక్షములు పెరుగుచున్నవి. గంధపు చెట్లు ౧౦౦ సంవత్సరముల వరకు పెరుగుచున్నవి. ముఖ్యరోగముల చే పీడింపబడిన వృక్షములను రోగములు చూపుటకై సేకరింపబడినవి. [illegible] రోగనివారణకై వాడవలసిన మందులు కూడ వివరింపబడినవి.

చేతిపనులు: పట్టుపురుగుల పెంపకము, పట్టుకండెలు సేకరించుట, పట్టుదారము తీసి బట్టలు నేయుట, వాటి పైజరీ పని చేయుట, రాట్నముపై నూలువడుకుట, ఖద్దరు నేయుట, పాత్రసామానులు,

కొయ్యబొమ్మలు, పరిశ్రమ [illegible] వంటి పనులు మొదలగునవి.

౫. యంత్రనిర్మాణము: యంత్రసహాయముచే నయిన ఇనుము, ఉక్కు, చిరికస్తులు, సాగర్లు, చందనపు [illegible], చందనతైలము, ఇంటిపనికి కావలసిన [illegible] పెంకులు, ఇనుప పెట్టెలు [illegible] మొదలగునవి.

౬. పశుపోషణ: మేలురకపు పశువుల [illegible] జాతుల [illegible] పెంచు పద్ధతులు, కోడిపిల్లలను పెంచు విధములు చూపింపబడినవి.

౭. ఆరోగ్యవిధానము: నూతన పద్ధతిప్రకారము నిర్మాణము చేయుట, ఆరోగ్యముగ నివసించుటకై మనుజులకు, పశువులకు కొట్టములు కట్టుట, జ్వరములనుండి తప్పించుకొనుటకై దోమలను [illegible] నివారణచేయుట, [illegible] ప్రదర్శనము, చిత్రకళా ప్రదర్శనములు వేరువేరు శాలలుగా చేసి చూపబడుచున్నవి. మైసూరు రాజ్యము పై [illegible] మహారాజు [illegible] రాజ్యములో [illegible] అభివృద్ధి గాంచుచున్నది.

ఆ సందర్భమున పలుదేశముల నుండి మైసూరునకు వచ్చెదరు. అప్పుడు ప్రదర్శనములు ప్రదర్శింపబడుటచే యాత్రికులకు మంచి అవకాశము లభించుచున్నది. ఇటులనే మన నిజాము ప్రభుత్వమువారు మంచి అవకాశము చూచి ప్రదర్శనశాలలను మంచి [illegible] తెరచి జనములకు తోడ్పడిన బాగుండును.

## ప్రపంచ పత్రికలలో భారతీయునకు గౌరవము

కలకత్తా, అక్టోబరు ౧౦.—

మెల్బోర్నులో ౧౯౩౬ [illegible] తేదీ జరుగబోవు ప్రపంచపత్రికాసమావేశమునకు ఇండియా ప్రతినిధిగా రావలసినదని కలకత్తా అమృతబజారు పత్రికా సంపాదకులగు తుషారకాంతిఘోషు గారికి ఆస్ట్రేలియా దేశమునకు [illegible] ఆహ్వానము పంపిరి. ఘోషుగారంగీకరించిరి. ఇది భారతీయపత్రికలకు గౌరవమైన విషయము.

## భారతీయునికి ఇటలీయ స్కాలరుషిప్పు

సిమ్లా, అక్టోబరు ౧౦.—

[illegible] ఇటలీయాలో [illegible] ఇండియా [illegible] డాక్టరు [illegible] నాయుడు గారికి [illegible] ఇటాలియను ప్రభుత్వము [illegible] భోజనవసతులకు ౬౦౦ [illegible] ఇటలీ ప్రభుత్వము [illegible] విదేశ [illegible] ప్రత్యేకముగా [illegible] నాయుడు గారు నవంబరు [illegible] తేదీ [illegible] చేరెదరు.

## శ్రీ కమలాదేవి ఛటోపాధ్యాయ గారు

బొంబాయి అక్టోబరు ౧౧.—

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ గారు నిన్న రాత్రి యూరపు [illegible] కాంగ్రెసువారు.

పాంప్లెట్ల ద్వారా మహాసభకు తోడ్పాటు చేయుటకై కాంగ్రెసు [illegible]

## విదేశీ చక్కెరపై సుంకము హెచ్చించుడు

### ప్రభుత్వమునకు చక్కెర మిల్లుల సంఘమువారి విన్నపము

సిమ్లా, అక్టోబరు ౧౦:—

జావానుండి దిగుమతి యగుచున్న చక్కెర ధర తగ్గినది. అందుచేత జావా చక్కెరపయి హెచ్చు సుంకము విధింపవలెనని ఇండియా చక్కెరమిల్లుల సంఘమువారు భారత ప్రభుత్వమునకు విన్నవించిరి. దేశీయ పరిశ్రమకు ప్రస్తుతమున్న రక్షణ నిలువ బెట్టవలెనని టారిఫ్ బోర్డువారి సిఫార్సు కనుగుణ్యముగా జావా చక్కెరపయి హెచ్చుసుంకము విధింపవలసి యుండునని, లేనిపక్షమున జావా చక్కెర దిగుమతి హెచ్చి దేశీయపరిశ్రమకు నష్టము కలుగునని ఆ మిల్లుల సంఘమువారు నివేదించిరి.

భారతదేశమునకు కావలసిన చక్కెర భారతదేశమునకు బర్మాకు కూడ సరిపోవునని "మార్కెటింగు బోర్డు" వారి సహాయమున ఈ ప్రాంతములకు కావలసిన రక్షణము ఆ ప్రాంతములకు సంపన్నమగునని యీ సంఘమువారు తెలిపిరి.

## ఫ్రాన్సు జర్మనీ యుద్ధానికి కరాచీ సేనలు పోవుట

కరాచి, అక్టోబరు ౧౧.—

మొదటి కరాచి సైనికదళము ఫ్రాన్సు జర్మనీ దేశముల యుద్ధమునకు మూలకారణమైన ఫ్రాన్సుదేశపు సరిహద్దునుండు సార్ దేశమును చేరబోవునని ఆంగ్లపత్రిక "సంఘ్ సమాచార్" తెలియవచ్చినది.

రెండుదేశములకు యుద్ధము తప్పదనియు అందుచేత హిందూదేశమునుండి యొకదళమును ఫ్రాన్సుదేశమునకు పంపుచున్నారనియు పత్రిక వ్రాయుచున్నది.

## ఇండియా నూనెగింజల వ్యాపారములో చిక్కు

బొంబాయి, అక్టోబరు ౧౦:—

ఇటలీకి యిండియా ఎగుమతులపై ఇటలీలో ఆటంకములు చేయబడుచున్నవి.

వరకెల్లకొనువారు విదేశముల మొదలుకొని దిగుమతులకై లైసెన్సును పొందవలసి యున్నారు. ఇదివరకుండినంత సులభముగ యిక మీదట ఇండియా నూనెగింజలకు యిటలీకి ఎగుమతి కాబడదు.

ఈ విషమస్థితిని తప్పించుటకు బొంబాయిలో నవంబరు మాసమున జరుగనున్న వాణిజ్యమహాసభలో ఆలోచించబడును.

ఇటలీయొక్క తీవ్రనిర్ణయము [illegible] జరిపించినచో ఇటలీకి భారతీయులు ఏవియు ఎగుమతి చేయజాలకుందురు.

ఇటలీలో నూనెదీయువారికి ముందు గింజలకై ఆఫ్రికా వైపులకై ఆధారపడవలసి యుండును.

ఇండియాతో తన వ్యాపారమును పరిపుష్టపరచుకొనుటకు ఇటలీదేశము ప్రతి ప్రయత్నములను చేయుచూ మార్కెట్లకనికి పోటీకూడ చేయవచ్చును.

## వెండిధర పెరుగుట

లండన్, అక్టోబరు ౧౧:

నేడు వెండిధర పెరిగెను. లండను మార్కెట్టులో వెండి లేకపోవుట ప్రధానకారణము. మరియు విస్తారముగ కొనుటకు ఉత్తరువులు ఇవ్వబడుట రెండవకారణము. అమెరికను ప్రభుత్వ [illegible] వెండికొందరు. కాని ఏర్పడినంతగిరాకీకి తగిన కారణము కన్పించదు. వెండి మార్కెటు చాల అస్థిరముగ నున్నదని అందరు ఏకీభవించుచున్నారు. నేడు అమెరికా ప్రభుత్వము కొనుసూచనలు కన్పించవు. చీనా భారతవర్తకులు ఎక్కువగా కొనుచున్నారు.

## సంస్థానప్రజలు భారతీయులే

### మహాత్ముని పోరనాటను దీక్షట

బొంబాయి, అక్టోబరు ౧౮ —

"సంస్థానముల ప్రజలు భారతజాతిలో ముఖ్యభాగమని నేనంగీకరింపనట్లు కొందరభిప్రాయపడుచున్నారని తెలిసినది. ఇది నా యభిప్రాయము మొదటిమాత్రము కాదు. వారు భారతీయులే. వారు భారతజాతిలో ముఖ్యభాగమే. భారతదేశమున వేరువేరు రాష్ట్రములను ప్రభుత్వములు వేర్వేరుగా నుండినను అన్ని రాష్ట్రములవారు కూడ భారతదేశమునకు చెందినవారే. సంస్థానములలోనుండినను బ్రిటిషు ఇండియాలోనుండినను కాంగ్రెసు నియమముల ననుసరించి కాంగ్రెసు నిబంధనలను నెరవేర్చగలవారందరును కాంగ్రెసు సభ్యులుగా చేరుటకు అర్హులే. ఈ నిబంధన కూడ కలదు" అని మహాత్ముడు అమృతలాల్ సేటు గారికి వ్రాసెను.

## 3 నెలలో గర్భతగాదాలు

### బ్రిటిషిండియాలో యంత్రకారాలనష్టము

సిమ్లా, అక్టోబరు ౧౧:—

జూను 30వ తేదితో పూర్తియగు పాత సంవత్సరములో బ్రిటిషిండియాలో యంత్రకారాలపనివాండ్ర కలహముల మొత్తము ౫౪ కలహములకు సంబంధించిన కార్మికులసంఖ్య ౧౫౦,౨౧౦, ౩౪ ౧౧౬౪ దినములపని నష్టమయ్యెను. ౧౦ కలహములు ఫలించెను. ౩౫ కలహములు ఫలించలేదు.

## కార్మికులు కాంగ్రెసులో అల్లరిచేయరు

బొంబాయి, అక్టోబరు ౧౨:—

"బొంబాయి నగరమున జరుగనున్న కాంగ్రెసు సమావేశములోనికి కార్మికులలో ఒకభాగమువారు బలాత్కారముగ ప్రవేశించుటకు ప్రయత్నించుచున్నారని ఆంగ్లో-ఇండియను పత్రికలు ప్రచురించుచున్న వదంతులన్నియు అబద్ధములనియు, ప్రతిపక్షములొక్కటిగ కాంగ్రెసునందుచేర్చి కాంగ్రెసువారిని భయపరచుటయే యిట్టి వదంతుల ముఖోద్దేశమనియు, కార్మికుల యొక్క కోరికలను మన్నించవలెనని వారి పోరాటములలో తోడ్పడవలెనని వారు ఇదివరకే కార్మికులు ఇండియను నేషనలు కాంగ్రెసునందు అధికసంఖ్యాకులుగ చేరకుండిరని ప్రస్తుత కార్యక్రమమునకు ప్రత్యామ్నాయముగ నడచుటకు ట్రేడుయూనియను కాంగ్రెసు కార్యక్రమమును చేపట్టినయెడల కాంగ్రెసువారు పాకుచు రాజకీయ సమరమునందు కార్మికులు పాల్గొనగలుగుదురనియు అఖిలభారతీయ కార్మిక యూనియను కాంగ్రెసుయొక్క బొంబాయి రాష్ట్ర కార్యదర్శి ప్రకటించుచున్నాడు.

## బెంగాలు కాంగ్రెసుకు బి. సి. రాయిగారు అధ్యక్షులగుట

కలకత్తా, అక్టోబరు ౧౧:—

నేడు ఉదయమున రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ జరిగినది. ఈ సంఘమునకు డాక్టరు బిధానచంద్ర రాయిగారు అధ్యక్షులుగను, ఎస్. ఎం. మిత్ర [రాజషాహి] మౌల్వీ [illegible] ఉపాధ్యక్షులుగను, కమలకృష్ణరాయి [illegible] గారు కార్యదర్శిగను, కిరణశంకర రాయిగారు [illegible] ౭౦ మంది కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనబడిరి. నేటి సభలో డాక్టరు రాయి గారి పేరును సూచించిరి. వోట్లు లెక్కపెట్టగా రాయి గారికి ౧౧౩ [illegible] రాయిగారెన్నుకొనబడిరి.

## మాంత్రికునికి దెబ్బలు

జబ్బలపూరు, అక్టోబరు:—

ఒక మాంత్రికుడు పాముకరచి మరణించినవానిని బ్రతికించెదనని చెప్పి శ్మశానములోనికి పోయి, రెండురోజుల క్రిందట మరణించిన ఒకశవమును ఎముకలబయటకు తీసి మంత్రములు చదువ నారంభించెను. ఈ చిత్రమును చూచుటకు వేలకొలది మంది జనులు కూడిరి. ఎంతసేపు మంత్రములు చదివినను ఎట్టి ఫలితమును కనిపింపక పోవుటచే ఆత్యాగ్రహముతో గమనించుచున్న జనము మాంత్రికుని పట్టి చావగొట్ట నారంభించిరి. పోలీసువారు వచ్చి కష్టముతో వారిబారినుండి అతనిని తప్పింపగలిగిరి.

## సోషలిస్టుల తీర్మానములు

ఢిల్లీ, అక్టోబరు ౬ —

నేడు [illegible] అధ్యక్షతక్రింద సోషలిస్టు పార్టీ కార్యవర్గసభ జరిగినది. ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను.

౧. [illegible] లో నామోదింపబడిన తీర్మానములు కేవలము [illegible] బొంబాయిలో సోషలిస్టు మహాసభ [illegible] కాంగ్రెసు సంఘములలో [illegible] రాజీనామాలు [illegible]

౨. సోషలిస్టు [illegible] ఎన్నికలకు అభ్యర్థులను నిలువబెట్టదు.

నేడు సోషలిస్టు [illegible] తీర్మానములు యేకగ్రీవముగా నామోదింపబడెను.

[illegible] సభ్యులు [illegible] సభ్యులు [illegible] వారు సోషలిస్టు పార్టీలో నుండుటకు అవసరము.

సోషలిస్టు భావమును గూర్చి ప్రచారము చేయుటకు ౬

కపార్వ్య కౌలిక అర్ధ సైజరును నియమించుడిషను పోషలిస్టుగ్రంథాలయము కోర్పరచుటకును నిశ్చయింపబడెను" అను తీర్మానము లామోదింపబడెను.

## కాంగ్రెసువారి ఎన్నికల పరిస్థితులు


కాంగ్రెసుపక్షముతరపున పార్లమెంటరీబోర్డుచే నిలుపబెట్టబడిన ప్రతినిధులు అనేకులు తమ నామినేషను పత్రములను దాఖలుచేసినారు ఫార్వార్డ్ సంబంధముగా కాంగ్రెసువారు ఒకసారి జైలులో శిక్షననుభవించి వచ్చియుండుటచే వారికి అనర్హత ఆటంకము వచ్చునేమోయని భయముగలరు, అందుకొఱకై పలువురు అభ్యర్థులు ప్రభుత్వము వారికి తమ ఆటంకములను తొలగించుడని దాఖలుచేసినారు. సంయుక్త రాష్ట్రములో కాంగ్రెసు ప్రతినిధిగా నిలువబడినవ్వారిని మిశ్రాగారిని ప్రభుత్వము వారు అనర్హులుగా భావించిరట. దీని విషయమై అనేకులు కాంగ్రెసువారు అసంతృప్తులైయున్నారు. కాని వల్లభాయి పటేలుగారును భూలాభాయి దేశాయి గారును గాంధిమహాత్ముడును యీవిషయములో వృధాగా తొందరపడవలదనియు కార్యమును నెమ్మదిగా నిర్వహించవలెను కాంగ్రెసువారు కోపము చూపినచో వ్యవహారము చెడునని యు హెచ్చరిక చేసినారు,

౩ నగరముల ప్రాంతములనుండి కాంగ్రెసుతరఫున విలుదు భగవాన్దాసుగారు పోటీ లేకుండ ఎన్నకోబడుచున్నారు.

## కాకినాడ కుట్రకేసు అప్పీలు

మదరాసు అక్టోబరు ౭

కాకినాడ కుట్రకేసులో ౧౮ సంవత్సరముల కఠినజైలుశిక్ష విధింపబడిన భయంకరాచారి పక్షమును, ౩ సంవత్సరముల కఠినజైలుశిక్ష విధింపబడిన ముగ్గురు ముద్దాయీలపక్షమునను క్రిమినలు అప్పీల్లు నేడు న్యాయమూర్తులగు పాండురంగరావుగారి యెదుట దాఖలుచేయబడెను. న్యాయమూర్తులు సదరుఅప్పీళ్ళను అంగీకరించి, యీకేసుకు సంబంధించిన యితరఅప్పీళ్లతోకూడ యిదియు న్యాయమూర్తుల యెదుట విచారించుట కుత్తరవు గావించిరి




## కాశ్మీరములో జీతములకోత

కాశ్మీర సంస్థానము యొక్క ప్రభుత్వము వారు పరిపాలనకగుఖర్చును యిప్పటికంటెతగ్గించి ఆదాయముతో వ్యయమును సరిపెట్టుటకై ప్రభుత్వోద్యోగుల జీతములను యింకను తగ్గించబోవుచున్నారు ఇప్పటికేనూటికి ౧౦ వంతున ఉద్యోగులజీతములు ఆర్థికస్థితియను కారణముచే తగ్గించబడియున్నవి ఇప్పటి ఆదాయవ్యయపత్రములో రూ. ౧౫ లక్షలు లోటుకనబడవచ్చును

### తిరువాన్కూరు ఆయవ్యయములు

గతసంవత్సరములో తిరువాన్కూరు ప్రభుత్వమునకు ఖర్చురూ.౨౧౨౨లక్షలు అంచనాకంటె కొంచము వృద్ధియైనది. ఆదాయము రూ.౨౨౨లక్షలు. అనగా అంచనావేయబడినదానిపై రూ.౨౦౦౦౦వృద్ధి

### జోధ్పూరుఆయవ్యయములు

జోధపురసంస్థానము యొక్క ఆయవ్యయపత్రము అ ఖునసి రూ౫౦లక్షల విలువతో ముగియునని తలంచబడెను ఇప్పుడు ఆదాయములో రూ ౧౫ లక్షలు అధికముగునని యెంచబడుచున్నది. అందువలన సంస్థానమువారు రూ ౭౫ లక్షలకంటె యెక్కువఖర్చునసి కట్టడములు పెద్దలైనవి కట్టించుటకు నిశ్చయించినారు.

### సికారురాజుగారి చెడు సలహానిచ్చినవారిగతి

జయపురసంస్థానములో సికారుకోటానుండి ముగ్గురు తిరిమివేయబడినట్లుగ జెటులో ప్రకటింపబడెను. ఈముగ్గురు సికారు రాజుకు చెడుసలహానిచ్చి ఆ రాష్ట్రములో అల్లకల్లోలములకు కారణభూతులుగ నున్నారట.

# ఇల్లుండి యెందుకు?

ఇంటికి బిడ్డలే అందము, ఆనందము. అటువంటి బిడ్డలు లేనిచో యిల్లుండియెందుకు? అనేకులు బిడ్డలులేనివారు యింటిపై వినుగు తెందుట చూడలేదా! శిశువునుముద్దుముంచుకొన్న తల్లి ముఖము చూడుము? ఎంత ఆనందము ఆ శిశువువల్ల ఆమెకు కలుగుచున్నదో! ఆ ఆనందపడుచున్న ఆమెనుచూచి శిశువుతండ్రి ఎంతోసంతోషించును? బిడ్డలులేనితల్లులకు యిల్లు కొడారి యనిపించదా? సుఖపడిన తల్లులు అనేకులు చేసినట్లే మీరును చేయుడు. ప్రాణమునిచ్చు "లోధ్ర"ను సేవించుటకు తప్పకుడు. మీ భర్తలను రుచికరమైన, ఉత్సాహకరమగు "అమృత"ను సేవించనందువల్ల నిర్వీర్యులను గానీయకుడు.

కెమిస్టు లందరివద్దను దొరుకును,

కేసరికుటీరము ఇండియను కెమిస్టు అండు డ్రగిస్టు
యగ్మూరు, మద్రాసు

# ZANDU Pharmaceutical Works Ltd. Bombay, 23

## జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి.


అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి.

### ద్రాక్షాసవము




నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటులను తొలగించును.

౧౪ ఔను బి. జి. రు ౨-౦-౦
౧ ఔను బి. జి. రు ౧-౯-౦
౪ ఔను బి. జి. రు ౦-౧౪-౦




### మలేరియా మిక్స్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుమందు.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

### కేసరి జివన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ ఔను బి. జి. రు. ౫-౦-౦ ౪ ఔను బి. జి. రు. ౨-౧౨-౦ ౦|౦ ఔను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— డోండే బ్రదర్సు రసిడెన్సి

యన్. కే. బెగ్గి
జ్యోతిష మహోపాధ్యాయ మరియు ఆయుర్వేదశాస్త్రి
గౌలిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)

సోల్ ఏజంట్లు:— ... ... డి. జె. పారెఖ్ అండ్ కో
స్టేషనురోడ్డు, సికింద్రాబాదు.

## ఖాసీవిద్యాసంస్థలకు రేవా ప్రోత్సాహము

రేవా సంస్థానమువారు తమ రాజ్యమందు విద్య చక్కగా వ్యాపింపచేయుటకై అర్హులగు వ్యక్తులకును ఖాసీసంస్థలకును ద్రవ్యసహాయము చేయుటకు నిశ్చయించినారు.

---

### బెంగుళూరు మైసూరుకీయవద్దు

బెంగుళూరు పేట్స్ అసోసియేషను అను వాణిజ్యసంఘమువారును బెంగుళూరు రేటుపేయర్సు అసోసియేషను వారును (పన్నుకట్టువారన్నమాట) బెంగుళూరును మైసూరుకీయవద్దని వైస్రాయిగారికి విన్నవించుకొన్నారు.

---

### భావనగరు హరిజనులకు సౌకర్యములు

భావనగరు పురపాలకసంఘము వారు మునిసిపాలిటీ ఉద్యోగములలోనుండు హరిజనులకు ఆరోగ్యకరమైన వసతుల నేర్పరచుటకు తీర్మానించినారు. భావనగరు సంస్థాన ప్రభుత్వమువారు ఈకార్యమునకే రూ౧౧౦౦౦ లు పురపాలక సంఘమునకు యిచ్చినారు.

---

### రత్లాం సంస్థానములో రాజకీయములైన అరెస్టులు

గతవారములో రత్లాంసంస్థానములో రాజకీయముగా సంస్థానములో కల్లోలము చేయుటకు ప్రయత్నించుచున్నారను అనుమానముతో, అనేకులు అరెస్టుచేయబడిరి. అరెస్టుచేయబడినవారిలో పత్రికలకు వార్తలనుపంపు ఒక శివాజీఅనువారు గలరు. సంస్థానములలో ప్రజలవిషయమై ప్రచారముచేయు ప్రసిద్ధనాయకులకు రఘునాథప్రసాదు సార్కే, మరియు హజారిలాల్ వకీలుగార్లు యింకను చిక్కుటలేదట. మరికొందరు అరెస్టుచేయబడినతర్వాత వారిపై సంస్థానముయొక్కయు పుట్టీప్రభుత్వమును కూలద్రోయుటకు యత్నించుచున్నారను నేరము మోపబడెను.

సంస్థానపు వకీలుగానున్న హజారిమాల్ గారు సంస్థానప్రభుత్వమునకు విరుద్ధమగు ఉద్యమములలో చేరినందుకై వారిప్లీడరు పట్టాను తొలగించి వారిని వారంటు జెచ్చిరి.

ఇల్లుసోదా చేసి ఇంట్లోవారు కనబడకపోగా సంస్థానపోలీసు నూరగంటెంజెంటు భార్యాబిడ్డల నతని ఆచూకి తెలుపవలసినదిగా నిర్బంధపెట్టెను. వారిని బయటతరిమి ఇంటికి తాళము వేసి సీలువేసుకొనిపోయెను. ఈప్రభుత్వచర్యపట్ల సంస్థానమందంతటను అసమ్మతి ప్రబలియున్నది.

---

### ఇందూరుతో దిగంబరసాధువుల ఘోష

ఇందూరు సంస్థాన ప్రభువగు హోల్కారుగారి ప్రభుత్వమువారు జైనసాధువులు గాని మరెవరుగాని దిగంబరులై సంస్థానపు పరిమితులలోపల సంచరింపరాదని శాసించిరి. అందువల్ల యిందూరులో దిగంబరజైనులకు కోపావేశించినది.

అనేకులు ప్రధానమంత్రిగారి భవనమునద్దకేగి బ్రహ్మాండముగా ఘోషపెట్టుచు ఆక్షేపసభ చేసినచే మరలవలసినదని ఆరవసాగిరి. అంతేగాక ఇందూరు పౌరప్రముఖులు కొందరు రాజా సర్ హుకుంచందుగారు అధ్యక్షతవహించుచోరముగా కోటి ప్రధానమంత్రితో అనేకవిధముల జెప్పుకొనిరి. జైనమతప్రకారము జైనసాధువులకు ఈప్రపంచములో తమకుకావలసిన వస్తువేమియు నుండరాదని సు వారుదిగంబరులై యుండవలసినదని విధింపబడినదని యు నాయకులుచెప్పిరి ప్రధానమంత్రిగారు ఆవి జప్పిని స్కీమునుగ బంపినచో విచారించగలనని జవాబిచ్చిరి.

---

### కమలానెహ్రూగారు

అలహాబాదులో నుండి కమలానెహ్రూ గారికి జ్వరము ౧౦౩డిగ్రీలకు హెచ్చినది. ఆయనను 2 వారములు వారు భోవాలీకి తీసుకొనివెళ్లలేరు. వారును పండితజవహరలాలు గారును వారిపాలనుండి ఆనందభవనమునకు తీసుకొనివచ్చిరి నాడుజ్వరము ౧౦౨ డిగ్రీలుండెను.

---

### ఆర్యమతములోనికి ముసల్మానుని శుద్ధి

బార్సి అనే గ్రామములో అబ్దుల్ ఆనుమహమ్మదీయ మతసుని అక్కడి ఆర్యసమాజమువారు శాస్త్రోక్తముగా శుద్ధిజేసి అతనిపేరు విఠల్ రావుఅని నామమునార్చిరి

---

## కర్ణాటక సాహిత్యసభ

### రాయచూరు

ఈసభ క్రీ.శ ౧౯౧౫ సం॥లో స్థాపింపబడినది. మయిసూరు రాజాగారయిన మహారాజశ్రీ కృష్ణరాజాగారు దీనికనేకవిధముల సాయముచేయుచున్నారు. గతవత్సరము ఈసభ హుబ్లీ (ఇలాఖధార్వాడ్)లో సమావేశమయి జయప్రదముగా జరిగినది. ఈయేడు కర్ణాటకేంద్రస్థానమగు రాయచూరులో ౨౮-౨౯-౩౦ డిసంబరు ౧౯౩౬సం॥ సరియగు ౨౮-౨౯-౩౦ బహమన్ ౧౩౪౬ ఫస్లీ ఏర్పాటు యైనది. ఆహ్వానసంఘాధ్యక్షులపనికి హనుమంతరావు హైకోర్టువకీలుగారు ఒప్పుకొన్నారు: పండితమురుగేశ్వరరావు ఇన్స్పెక్టరు విద్యాశాఖవారి (ఇలాఖమంగళూరు) అధ్యక్షతక్రింద సభజరుపబడును.

---

## వింతలు, విశేషములు

### బ్రతికిన పిట్టలనుదిను బాలిక

ఈప్రపంచమందు అనేకభాగములలో ఆడవిమనుష్యులు కనుగొనబడినారు. ఫ్రాన్సుదేశములో చాలన్సనమీపమున ఒకబాలిక అనేకవిషములలో కోలనిబోలియుండెను ఆబాలిక బ్రతికియుండు పిట్టలను మ్రింగుచుండెను. అపిల్లనుకొ ఆయుఅపులతప్ప మాటలురావు చూచుటసమా తను మనుష్యాకారము

---

### చల్లడములనుధరించు ఆవులు

మేరీలాండులో ఒకవిధమైన యీగలు మాకిరితె బాధించుచున్నవట. అవి రైతుల పశువులనుపట్టి నాటనెత్తునంతయు పీల్చివేయుచున్నవట. అందువల్ల రైతులు తమపశువులకు నాలుగుకాళ్లకు చల్లడములను కట్టించి ధరింపజేయుచున్నారట.

---

### ప్రపంచములోకెల్ల పెద్దవంతెన

ఫ్రాన్సిస్కో జలసంధిపై యిప్పుడు కట్టబడుచున్న వంతెన ప్రపంచములోకెల్ల పెద్దది. దానిపొడవు ౮౨౦ మైళ్లుండును. వెడల్పు ౯౨ అడుగులుండును. అది ౧౯౩౭లోపల పూర్తియగును. దానికి ౧౯౦౦౦౦౦౦ పౌనులవును.

ఒంటికమాను వంతెన అన్నిటిలోకి సిడ్నీహార్బరువంతెనగొప్పది. గది ౧౬౫౦ అడుగులపొడవు. దానికట్టుటకు ౭ యేండ్లుపట్టెను. ౮౦౦౦౦౦౦ పౌనులు ఖర్చయ్యెను.

---

## "మున్నూరు" చరిత్రాంశములు

(చరిత్రాన్వేషి)

### జైనమత ప్రచారము

[౧] పూర్వము తెలంగాణదేశములలో జైనమతము వ్యాపించియుండెను. జైనమతోద్ధారకులలో ప్రధమ పురుషుడగు మహావీరస్వామిని అవతార పురుషునిగా నెంచుచున్నారు. శ్రీ స్వామిజీ, జైనమతప్రచారము జేయుచు. ఒక గ్రామములో ప్రవేశించిరి. ఆచటమూడువందలశిష్యకోటితో నొకగురువు నివసించుచుండెను. అక్కడివారు పూర్వాచార పరాయణులైనగురువుతో వాదవివాదములు సలిపిరి. తుదియందువారు ఆమహావీరుని ప్రభావమునకు లొంగినారు. ఓడిపోయినందున ఆఓడిపోయినగురువు మూడువందలశిష్యులతో జైనమతము స్వీకరించిరట. "మహావీరవిజయ" మను గ్రంధమున వ్రాయబడినది. రానురాను జైనమతము క్షీణించి రామానుజాచార్యులవారు బయలుదేరి మతమునుపునరుద్ధరించిరి. తుదకు జైనమతము వేరులేక పూర్తిగా పడిపోయినట్లు తెలియుచున్నది. ఆట్టిమూడువందలశిష్యకోటిసంతతివారే ఇప్పుడున్నమున్నూరు తెగవారుగా వ్యవహరింపబడుచున్నారా?

[౨] "మున్నూరువారినే బడి మూడువందలు" ప్రాచీనకాలములో విద్యలభ్యగ్రంధసముదాయమూపమున లేకుండిన ను ప్రతివిషయమును పరంపరముగా, గురుముఖమున నేర్చుకొనుచుండిరి రాను నుతాళపత్రగ్రంధములు బ్రాహ్మణులకేగాని ఇతరులకులేకుండెను. గ్రామమువారిసంఖ్య గూడ తెలియదు. ఇప్పటికి వాడుకలోనున్న సామెతలనుకొన్ని అంతరార్థముగల దృష్టిం గ్రామములో కొన్ని కుటుంబములుండెను ప్రవృత్తి

వ్యవసాయము ఆగ్రామమున కొంతమంది స్త్రీలు గర్భము దాల్చియుండిరి. వీరిలో కొందరు, ఏడుమాసములకు, మరికొందరు పదినెలలతరువాత ప్రసవించిరి. ఇట్టిజన్మించినపిల్లలు ఆటలాడుచు సంపూర్ణముగా దశమాసములు జన్మించిన బాలలతోకక్కసనాదుగలువలేక వారితల్లులతో మొరపెట్టుకొనగా (మున్నూరు బిడ్డలు) మున్నూరువారితోనున్నప్పుడు మూడునాళ్లు దగ్గర వుంచుకొనవలెనని చెప్పెనట ఇప్పటికిని వాడుకలోనున్నది మున్నూరు అనువ్యవహారమున కిదొకతి అభిప్రాయమా!

### మూడునూర్ల రైతులలో ఒక స్త్రీ

౩. ఒకగ్రామములో చాలావరకు ప్రవేశించినందున, ఆ డేమూడువందలవ్యవసాయులు సంప్రదాయముగా పాల్గొనచేసుండిరి. గ్రామపుప్రజ వ్యవసాయదారులందరిని తీసికొని తమాషానీ స్త్రీకి బయలుదేరిరి. వీరితో నొకస్త్రీ సమీపమున గర్భవతిగానున్నదొకటి దీనవితంతువు కూడా. ఆమెకు మగదిక్కు లేనికారణమున బయలుదేరవలసివచ్చె. దూరప్రయాణము. వ్యవహారపరిస్థితులలోపల చాలకొలము పట్టెను. వారి మరణమునకు భార్యమే గర్భవతిగానుండగా బిడ్డ ప్రసవించి తనతోటకొర్తగా జన్మించిన శిశువుతో వ్యవసాయమునకు వెళ్లి మూడువందలమందికి తోడ్పాటునకు బిలిచెను. ఆటిట్టుకథయున్నూ మున్నూరువంశజులనుమాటయు ప్రయోగించుట హాస్యాస్పదము. గాకుండునా!

### విజయనగరమునుంచి వలసివచ్చినవారా!

౪. ౧౯౩౬ సంవత్సరమున "తెలుగుసమాచార" ఆను సంక్రాంతిసంచికలో శ్రీయుత, వడ్లకొండనరసింహారావుగారు మున్నూరు, యిది గౌండ్ల, కాపు, రెడ్డి మొదలగువారిని గురించి కొన్ని వ్యాసములను వ్రాసిరి. మున్నూరువారినిగురించిన వ్యాసమునందు విజయనగరసామ్రాజ్యమునుండి మూడువందల కుటుంబములు వలసగా వచ్చి తెలంగాణమునందు స్థిరపడిరి. బుడ్డగారెడ్డి మున్నూరువారని అంటున్నారు. మొదలుపెట్టి నట్లుగా వారు సూచించినారు. ఆదికాలమున రెడ్డి నాయకులు మున్నూరువారియుందిరి. ఆక్కడి వారి జల్పము. విజయనగరమునుండి మున్నూరుజాతి బయలుదేరినట్లుగా సూచించినారు.

### మున్నీరుకు మున్నూరు అపభ్రంశమా?

౫. టి. రామయ్యగారు ఇటీవల గారు చంద్రవంశజులచరిత్రలో మున్నీరునని వ్రాంతమును బయలుదేరదీసిరి. దీనిని గురించికరపత్రికలు బహిరంగలేఖలు, ప్రశ్నావళిలు, వెలువడినవి. ఈసిద్ధాంత పూర్వపక్ష వాదోపవాదములకు మూలమైనది. పర్యాలోచనము తెల్పనారెవ్వరు?

---

## హాల్కా (బే) వోటరులారా!

౧౭ ఆజూరు ౧౯౩౭ ఫ. ఆదివారము
సఫాయీ ఎన్నికలదినము!

ప్రజాకార్య దక్షతయు, వాదవివాద సమర్థత, యూరోపు అమెరికాదేశముల యనుభవముగల

### శ్రీయుత, రామచంద్రనాయకు

ఎం. ఏ. బారిస్టరు

మీ వోటుకు అన్నివిధముల తగినవారు!

ఇదిమరుపకుడు

## నిజాంరాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘము ఖమ్మము

# ప్రకటన

(౩)

౧. నిజాంరాష్ట్రములోని విద్యా, వైజ్ఞానిక, నైతిక, సాంఘికాభివృద్ధికర్తవ్యపరములగు విషయములను గురించి ప్రబోధ మొనర్చుటకు ఈసభను వరంగల్ మండలములోని సుప్రసిద్ధ నగరరాజమును, ప్రాముఖ్య వర్తక స్థానమును, విఖ్యాత చారిత్రికపులేశయునగు ఖమ్మముమెట్టునందు ౯, ౧౦, ౧౧ బహామన్ ౧౩౪౪ ఫసలికి సరియను భావనామ సం॥ మార్గశిర శు॥౭, ౮, ౯ (ది 13-14-15 డిసెంబరు 1934) గురు. శుక్ర వారములలో మూడుదినములు జరుపుటకు నిశ్చయింపబడినది

౨. ఈ తృతీయాంధ్రమహాసభకు అధ్యక్షులుగా మ. రా రాశ్రీ పులిజాల వెంకట రంగారావు ఎమ్. ఏ, బి, ఎల్, సి, జీ, ఎం, డి, బి, హైకోర్టు వకీలు నల్లగొండవారిని ఎన్నుకొనవైనది; మరియు మహిళా(స్త్రీల)మహాసభకు విఖ్యాతవిదుషీమణియగు శ్రీమతి సీతాకుమారిగారు అధ్యక్షులుగానుండ నంగీకరించియున్నారు.

౩. ఖమ్మము దక్షిణపు రైలుగేటు (వేంకటగిరిగేటు)ను ఆనుకొనియున్న విశాలమగు మైదానములో నిర్మింపబడు మంటపమునందు సభా సమావేశము కాగలదు

౪. ఈ మహాసభకేతెంచెడు పరస్థానికులగు ప్రతినిధులకును, ఆహ్వానసంఘ సభ్యులకును, సేవాదళమువారికిని భోజనాదిసదుపాయము లుచితముగా చేయబడును.

౫. రాష్ట్రములోని ఆంధ్రు లెవ్వరైనను ప్రతినిధులుగాను ఖమ్మం, మధిర పాలవంచ, యిల్లెందు, సూర్యాపేట, మహబూబాబాదు, హుజూరు నగరు తాలుకాలలోనివారు ఆహ్వానసంఘ సభ్యులుగాను ప్రవేశించి మహాసభ కార్యములయందు పాల్గొనవచ్చును.

౬. ప్రతినిధులకు ఒక్కరూపాయియు, ఆహ్వానసంఘసభ్యులు రెండురూప్యములు మొదలుకొని అంతకు అధికముగాను చెల్లించవలసియుందురు.

౭, ఇతర ప్రేక్షకులు ౦౹౦ అర్ధరూప్యమును చెల్లించి సభలోనికివచ్చి వారి ప్రత్యేకస్థలములలో కూర్చొని సభావిషయములను వినవచ్చును.

౮. స్త్రీలకును, ఆహ్వానసంఘమువారి ప్రత్యేక ఏర్పాట్లకనుమతించిన బీదలగు బీదలకును ఉచితముగా సభా ప్రవేశమున కనుమతి యొసగబడును.

౯. సభకేతెంచువారుగాని, తదితరులుగాని సభలో చర్చింపవలగిన తీర్మానముల చిత్తులను ౧ వ బహామన్ లోపుగా కార్యదర్శికి పంపవలెను.

౧౦. ఈ ఖమ్మం బెజవాడనుండి హైదరాబాదునకుపోవు నిజాముస్టేటు రైలు మార్గమునందున్న ముఖ్యమగు రైలుస్టేషను

ఇచ్చటికి రోడ్డుమార్గమున వచ్చుటకుగల సౌకర్యములు.

౧. అశ్వారావుపేటనుండి కల్లూరు, వైర [ప్రాజక్టు] మీదుగా సర్వీసు మోటారుబస్సు.

౨. హుజూరునగరునుండి కోదాడ, నేలకొండపల్లిమీదుగా సర్వీసు మోటారుబస్సు.

౩. హైదరాబాదునుండి నార్కటపల్లి సూర్యాపేట మీదుగా సర్కారి మోటారుబస్సులు.

నోటు: నల్లగొండ, మిర్యాలగూడెము, దేవరకొండనుండి వచ్చువారు ఈమార్గమునసే నార్కటపల్లికికలిసికొనుట అనుకూలము.

౪. వరంగల్లునుండి ఖమ్మముకు మోటారులమీదగాని బండ్లమీదగాని రాదలచువారికి మంచిరోడ్డు సూటిగాగలదు.

నిజాంరాష్ట్రాంధ్ర సోదరీసోదరులు అందరును ఈమహాసభ నలంకరించి జయప్రదముగా నెరవేర్చుటకు ప్రార్థింపబడుచున్నారు.

ఇట్లు విన్నవించు విధేయులు

అయితరాజు జీడికంటి రామరావు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు

ఊటుకూరు వేంకటరామరావు.

ఆహ్వానసంఘ కార్యదర్శి

---

## హాల్కా సుల్తాం బేరూన్

బూర్గుల రామకృష్ణారావుగారు బి. ఏ.ఎల్ఎల్. బి

సుప్రసిద్ధ హైకోర్టు వకీలుగారు

నగరము లోపలిభాగమునకు అనగా ‹‹హాల్కా సుల్తాం. అందరూన్›› అను హాల్కాకు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు బి ఏ.ఎల్. ఎల్. బి గారు అభ్యర్థి [ఉమీదువారు]గా నున్నారు. ఈహాల్కాలోని జనసామాన్యము విశేషముగా తెలుగువారు: వారి కష్టసుఖములను వివరముగా తెలిసికొనుటకు వీరాంధ్రులు అయిన కారణమువలన వీరికిమంచి అవకాశము అనుకూలము కలదు. వీరు దేశకార్యములందెక్కువ ప్రీతికలవారు. పేదసాదలయందు కనికరముగలవారు. ఇట్టి వారీహాల్కాకు ఉమీదువారుగానుండుట చాలసంతోషప్రదము. ౯ ఆజారునాడు తమ అభ్యర్థిపత్రికను పురపాలక సంఘములో దాఖలుచేసినారని తెలిసినది. వీరిచిహ్నము ఫోటోగ్రాఫ్ [ఛాయాపటము] నిర్ణయించబడినది.

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.

పురపాలకసంఘసభ్యునకు వోట్లిచ్చుటలో వోటరులు పొరపాటుపడకూడదు. వారికి మాట యిచ్చితిమి, మాటనిలుపుకోవలెనుగదా అనుకొనవలసినపనిలేదు. ౧౬ ఆజారునాడు వోట్లస్థలమునకుపోయి యెవరికి వోటుయిచ్చెదరో అదియే లెక్కకు రాగలదు. ముగమోటము ప్రధానము కాదు సామర్థ్యము, జనులకష్ట నిష్ఠురములను తెలిసికొనుకోరిక, వాదించిపురపాలక సంఘమువారిని మెప్పింపగలచాతుర్యము యివిముఖ్యములుగాని వోటుయివ్వడమనగా యెవరికో ఉపకారము చేసినట్టుకాదు. వోటుహక్కును చక్కగా ఉపయోగించనిచో అసమర్థులగువారు సభాసదులగుదురు. అయినతరువాత మూడేండ్లు వారి పాలనఉండును. వోటర్లుతరువాత వారినితొలగించజాలరు. కనుక జాగ్రతతో మెలగి వోట్లివ్వవలెను. చాలమంది వోట్లిచ్చుస్థలమునకువెళ్లి యివ్వవలెను. మంచివారికియియ్యవలెను.

శ్రీ రామకృష్ణరావుగారియందు సర్వవిధములగు యోగ్యతలుకలవు. వీరికి వోట్లిచ్చుట చాలమంచిది. వోటరులుఈసంగతులను గ్రహించుట మంచిది.

---